ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
విశాఖపట్నం
జిల్లా వార్తలు
బుధవారం 18 జూన్ 2025



నేటి నుంచి ఆర్కే బీచ్ రోడ్డు మూసివేత

- 21 వరకూ వాహనాల రాకపోకలు నిలిపివేత
- 19-21 మధ్య పార్కు హోటల్ నుంచి భీమిలి వరకూ కూడా...
- నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ

మహారాణిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): సాగరతీరంలో ఈ నెల 21న యోగాంధ్ర కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. మంగళవారం పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ సహా వివిధ దేశాల ప్రతినిధులు, రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు ఐదు లక్షల మంది ఈ వేడుకలకు హాజరవుతున్నారని తెలిపారు. భద్రతతో పాటు యోగా కార్యక్రమంలో పాల్గొనే ఔత్సాహికులకు ఎలాంటి

... మిగతా 6వ పేజీలో



అక్టోబరులో మహిళల క్రికెట్

వన్డే వరల్డ్ కప్‌నకు విశాఖ ఆతిథ్యం

- ఏసీఏ వీడీసీఏ స్టేడియం వేదికగా ఐదు మ్యాచ్‌లు
- ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లతో తలపడనున్న భారత్



విశాఖపట్నం స్పోర్ట్సు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మహిళల వన్డే క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లకు విశాఖ రెండోసారి ఆతిథ్యమివ్వనుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళల వన్డే వరల్డ్ కప్ టోర్నీలో ఆతిథ్య భారత్, శ్రీలంకతోపాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఇంగ్లండ్... మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. సెప్టెంబరు 30 నుంచి నవంబరు 2 వరకు రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరిగే ఈ టోర్నీలో మొత్తం 31 మ్యాచ్‌లు జరగనున్నాయి. వీటిలో ఐదు మ్యాచ్‌లకు నగరంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదిక కానుంది. వీటిలో భారత్ జట్టు రెండు మ్యాచ్‌లలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలతో తలపడనుంది. మిగిలిన మూడు మ్యాచ్‌లు న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరగనున్నాయి. 1996లో భారత్, శ్రీలంక, పాకిస్థాన్ సంయుక్తంగా నిర్వహించిన పురుషుల వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌లకు విశాఖ ఆతిథ్యమిచ్చింది. 1996 ఫిబ్రవరి 23న ఆస్ట్రేలియా, కెన్యా జట్ల మధ్య జరిగిన వన్డే మ్యాచ్‌కు నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియం వేదికైంది. ఈ ఏడాది జరగనున్న మహిళల

... మిగతా 6వ పేజీలో

యోగా సందడి

ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు అంతా విశాఖలోనే మకాం

బీచ్ రోడ్డులో 3.5 లక్షల మందితో యోగాసనాలు

- అనుసంధానమైన రహదారులు, విద్యా సంస్థలు, మైదానాల్లో మరో లక్షన్నర మందికి ఏర్పాట్లు
- బీచ్‌రోడ్డులో గ్రీన్ మ్యాట్లు
- యోగా ప్రాక్టీస్ చేసే వారికే బీచ్ రోడ్డులో అవకాశం
- బీచ్ రోడ్డులో రాకపోకలు నిషేధం
- ప్రతి వంద మందికి టాయిలెట్.. వేయి మందికి వైద్య శిబిరం

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి):

విశాఖపట్నంలో ఎక్కడ చూసినా యోగాంధ్రాపైనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో కీలకమైన ఉన్నతాధికారులు, కోస్తా జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు నగరంలోనే మకాం పెట్టారు. కాకినాడ నుంచి శ్రీకాకుళం జిల్లా వరకూ జాయింట్ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు అంతా ఇక్కడే ఉన్నారు. ఈ నెల21వ తేదీన కార్యక్రమం పూర్తయి ఆహ్వానితులంతా తిరిగి ఇళ్లకు చేరేంత వరకూ వీరంతా విశాఖలోనే ఉండి ఏర్పాట్లు చేయాల్సి ఉంది.

మొత్తం ఐదు లక్షల మందితో యోగా వేడుకలు నిర్వహించాలనేది ప్రభుత్వ లక్ష్యం. విశాఖ నుంచి భీమిలి వరకూ బీచ్ రోడ్డులో 3.5 లక్షల మందికి, అనుసంధానంగా ఉన్న రహదారులు, విద్యా సంస్థలు, మైదానాల్లో మిగిలిన లక్షన్నర మందికి ఏర్పాట్లు చేస్తున్నారు. బీచ్‌రోడ్డును ఏర్పాట్ల కోసం పోలీసులు స్వాధీనంలోకి తీసుకున్నారు. మంగళవారం నుంచి బీచ్‌రోడ్డులో రాకపోకలు నిలిపివేశారు. 21వ తేదీ సాయంత్రం వరకూ ఆంక్షలు అమలులో ఉంటాయి. బీచ్‌రోడ్డులో గ్రీన్ మ్యాట్ పరుస్తున్నారు. ప్రతి వేయి మందికి ఒక కంపార్ట్‌మెంట్ చొప్పున ఏర్పాటుచేస్తున్నారు. ఆహ్వానితులకు కంపార్ట్‌మెంట్ నంబరుతో పాటు అక్కడ సీటు నంబర్ కూడా ఇస్తారు. ఒకరికి బదులు మరొకరు, ఎవరికి నచ్చినట్టు వారు వెళ్లడానికి లేదు. ఎమ్మెల్యేలు కూడా అనుచరులను వెంటేసుకొని రావద్దని సీఎం చంద్రబాబునాయుడు

... మిగతా 6వ పేజీలో


పార్క్ హోటల్ వద్ద బీచ్‌కు వెళ్లే రోడ్డును మూసివేసిన దృశ్యం


జోడుగుళ్లపాలెం వద్ద బీచ్‌రోడ్డులో యోగా చేసేందుకు వేసిన మ్యాట్

యోగాంధ్రాకు 2 వేల సీసీ టీవీ కెమెరాలు

- ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు
- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత
- వీఎంఆర్‌డీఏలో మంత్రులు, కూటమి నేతలు, అధికారులు సమావేశం

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం-భీమిలి బీచ్ రోడ్డులో ఈ నెల 21న నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం కోసం రెండు వేల సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. వీఎంఆర్‌డీఏలో ఆమె మంత్రులు అనగాని సత్యప్రసాద్, బాలవీరాంజనేయస్వామి, అచ్చెన్నాయుడు, జనార్దన్‌రెడ్డి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. లక్షలాది మంది హాజరవుతున్నందున ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా కార్యక్రమం కొనసాగేలా చర్యలు చేపట్టామన్నారు. విశాఖ ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.


యోగా డే నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించేందుకు మంగళవారం వీఎంఆర్‌డీఏలో సమావేశమైన మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, అనగాని సత్యప్రసాద్, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, జనార్దనరెడ్డి, ఎంపీ ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యేలు, నాయకులు

సాయి శ్రేయాస్‌కు షాక్

ఫార్మా కంపెనీలో ఉత్పత్తి నిలిపివేత

- ఏపీ పీసీబీ, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ వేర్వేరుగా ఉత్తర్వులు
- అన్నీ అడ్డగోలు పనులే
- భద్రత లేదు... శిక్షణ లేదు.. రికార్డులు లేవు
- ఈ నెల 12న విష వాయువులు విడుదల కావడంతో ఇద్దరు భద్రతా విభాగం అధికారులు మృతి



'సాయి శ్రేయాస్' ఫార్మా కంపెనీ

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

పరవాడ ఫార్మా సిటీలోని సాయి శ్రేయాస్ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ మందుల తయారీలో నిబంధనలు ఉల్లంఘిస్తోంది. ఉద్యోగుల భద్రతను గాలికి వదిలేసింది. ఇద్దరి ప్రాణాలు పోయిన తరువాత ఇవన్నీ బయటకు రావడం గమనార్హం. అక్కడి అడ్డగోలు వ్యవహారాలు పరిశీలించిన అధికారులు తక్షణమే కంపెనీలో ఉత్పత్తులు నిలిపివేయాలని ఆదేశించారు.

సాయి శ్రేయాస్ (ఎస్ఎస్) ఫార్మా కంపెనీలో ఈ నెల 11వ తేదీ అర్ధరాత్రి దాటిన తరువాత 1.30 గంటల ప్రాంతంలో ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు పరిశీలనకు వెళ్లిన ఇద్దరు భద్రతా విభాగం అధికారులు ట్యాంకు మ్యాన్‌హోల్ నుంచి వచ్చిన హెచ్2ఎస్ వాయువు పీల్చి అక్కడికక్కడే మరణించిన సంగతి తెలిసిందే. మరో ఉద్యోగి స్పృహ కోల్పోగా కిమ్స్ ఆస్పత్రిలో చేర్చారు. ఎటోరికోక్సిబ్ అనే మందు తయారుచేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన తరువాత కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డ్రగ్ కంట్రోల్ విభాగం, అగ్నిమాపక సిబ్బంది తదితరులు అక్కడకు వెళ్లి అన్నీ పరిశీలించారు. ఘటనా స్థలంలోనే ఉద్యోగులు ఇద్దరూ మరణించినట్టు తెలుసుకున్నారు. దీనిపై ఏ శాఖకు ఆ అధికారులు నివేదికలు సమర్పించారు. వాటిని పరిశీలించిన ఉన్నతాధికారులు తక్షణమే ఆ కంపెనీలో అన్ని రకాల ఉత్పత్తులు నిలిపివేయాలని ఏపీ పీసీబీ, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ వేర్వేరుగా ఉత్తర్వులు జారీచేశారు.

నివేదికలో పేర్కొన్న లోపాలు

- సాయి శ్రేయాస్ కంపెనీ బల్క్ డ్రగ్, ఇంటర్మీడియట్ మందులు తయారు చేస్తుంది. రెండు ఉత్పత్తి విభాగాలు ఉన్నాయి. ఎటోరికోక్సిబ్ అనే మందు తయారీ మూడో దశలో ప్రమాదం జరిగింది.
- కంపెనీలో ఉత్పత్తి చేసే మందులు, వాటి నుంచి దశల వారీగా వెలువడే వ్యర్థాలు, వాటిని బయటకు తరలించే విధానంపై ఎక్కడా ఎటువంటి రికార్డులు నిర్వహించడం లేదు.
- ఉద్యోగుల నియామకం, వారికి అవసరమైన శిక్షణ,

... మిగతా 6వ పేజీలో

భారీ వాహనాల బీభత్సం

ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్..

ఇష్టారాజ్యంగా నగరంలోకి రాకపోకలు

- అపరిమితవేగంతో ప్రయాణం
- అదుపుతప్పి ముందువెళ్లే వాహనాలను ఢీకొడుతున్న వైనం
- తరచూ ఏదో ఒకచోట ప్రమాదం
- నగర రోడ్లపై నిత్యం టెన్షన్
- పట్టించుకోని పోలీసులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

నగరంలో భారీ సరకు రవాణా లారీలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అపరిమిత వేగంతో వెళుతూ అదుపుతప్పి ముందు వెళ్లే వాహనాలను ఢీ కొడుతున్నాయి. బైక్‌లు, కార్లు వంటి వాహనాలైతే అక్కడిక్కడే బోల్తాపడి ప్రాణనష్టం సంభవిస్తోంది. ఈ తరహా వాహనాల కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా సరే పోలీసులు పట్టించుకోకపోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


బిర్లా జంక్షన్ వద్ద సోమవారం కారును ఢీకొన్న టిప్పర్ లారీ

సరకు రవాణా చేసే భారీ లారీల కారణంగా రోడ్లు దెబ్బతినడంతోపాటు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుందనే ఉద్దేశంతో వాటి రిజిస్ట్రేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. కానీ కొంత మంది మట్టి, ఇసుక, బొగ్గు, వంటివి రవాణా చేసే వ్యాపారులు ఇతర రాష్ట్రాల్లో అలాంటి వాహనాలను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయిచేస్తున్నారు. ఆ తర్వాత నేషనల్ పర్మిట్ పేరుతో ఎక్కడైనా వాహనాన్ని తిప్పుకునేందుకు వీలుండడంతో నగరానికి తీసుకువస్తున్నారు. శివారు ప్రాంతాల నుంచి గ్రావెల్, మట్టిని నగరంలోకి తీసుకురావడం, ఇక్కడి నుంచి ఏదైనా

... మిగతా 6వ పేజీలో


ఆన్‌లైన్‌లో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది

వైద్య ఆరోగ్య శాఖలో బదిలీలు

- ఆర్డీ కార్యాలయ పరిధిలో 350 మందికి స్థానచలనం

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): వైద్య, ఆరోగ్య శాఖలో బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. ప్రాంతీయ కార్యాలయ పరిధిలో తొలిరోజు మొత్తం 12 కేడర్లకు చెందిన 350 మంది ఉద్యోగులను బదిలీ చేశారు. ఇందులో సుమారు 200 మంది స్టాఫ్ నర్సులు, 60 మంది హెడ్ నర్సులతోపాటు డిప్యూటీ డెమోలు, నర్సింగ్ సూపరింటెండెంట్లు, పీహెచ్ఎన్ (టీచింగ్), సీనియర్ ఫార్మసిస్టు వంటి కేడర్లకు చెందిన ఉద్యోగులు ఉన్నారు. ఐదేళ్లు పూర్తయిన ఉద్యోగులందరికీ స్థానచలనం కల్పించారు. ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్‌ను ఆర్డీ డాక్టర్ రాధారాణి, డీడీ శ్రీనివాస్‌కుమార్, ఇతర సిబ్బంది నిర్వహించారు.

సబ్సిడీ రుణాలకు నిరీక్షణ

- బీసీ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాల మంజూరుకు దరఖాస్తుల స్వీకరణ
- అకస్మాత్తుగా నిలిచిపోయిన ప్రక్రియ..ఆశావహుల్లో ఆందోళన
- ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు యూనిట్ల పెంపు యోచన
- ఈ క్రమంలోనే జాప్యం?



విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): బీసీ, ఎస్సీ కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు పొందాలనుకున్న వారికి నిరీక్షణ తప్పడం లేదు. గడిచిన నెల రోజుల నుంచి ఈ రుణాలకు సంబంధించిన ప్రక్రియ నిలిచిపోయింది. మళ్లీ ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియక దరఖాస్తుదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సబ్సిడీతో కూడిన రుణాలు అందించే ప్రక్రియను పూర్తిగా పక్కనపెట్టేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్లీ రుణాలను అందించేందుకు చర్యలు చేపట్టింది. అందుకు అనుగుణంగా ఎస్సీ, బీసీ కార్పొరేషన్లకు భారీగా నిధులను మంజూరుచేసింది. బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించేందుకు దరఖాస్తులను స్వీకరించారు. రెండు నెలల కిందట దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. బీసీ, ఈబీసీ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్లకు కేటాయించిన 2,368 యూనిట్లకు 18,984 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆయా యూనిట్లకు 50 శాతం సబ్సిడీ, మరో 50 శాతం బ్యాంకు రుణంగా అందిస్తుండడంతో భారీగా దరఖాస్తులు వచ్చాయి. అలాగే, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను అందించేందుకు దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాకు 406 యూనిట్లు మంజూరయ్యాయి. ఇందుకోసం రూ.16.88 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇందులో రూ.6.68 కోట్లు సబ్సిడీగా, రూ.9.35 కోట్లు బ్యాంకు

... మిగతా 6వ పేజీలో

ఏయూలో వరుస చోరీలు

- కొద్దిరోజుల కిందట కంప్యూటర్ సైన్స్ విభాగంలో కాపర్ వైర్ మాయం
- తాజాగా యోగా విలేజీలో మైక్ సెట్, ఎలక్ట్రానిక్ పరికరాలు చోరీ

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని పలు విభాగాల్లో చోరీలు జరుగుతున్నాయి. కొద్దిరోజుల కిందట కంప్యూటర్ సైన్స్ విభాగంలో కాపర్ వైర్ పోయింది. ఆ విషయం ఉన్నతాధికారులు దృష్టికి కూడా వెళ్లింది. అక్కడ పనిచేసే కొందరు సెక్యూరిటీ సిబ్బంది చేతివాటంగా అనుమానించారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా ఏయూ యోగా విలేజ్‌లో మరో చోరీ జరిగింది. యోగా శిక్షణ కోసం వినియోగించే కొన్నిరకాల ఎలక్ట్రికల్ పరికరాలు చోరీకి గురైనట్టు చెబుతున్నారు. మైక్‌సెట్, సెటాప్ బాక్స్‌తో పాటు మరికొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలు పోయాయంటున్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఇదిలావుంటే సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా ఉన్న ఒకరిపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధుల కేటాయింపులో కీలకంగా వ్యవహరించే ఇతనికి భారీగా సమర్పించుకోవాల్సి వస్తోందని గార్డులు వాపోతున్నారు. ఈ క్రమంలోనే ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేసి, గతంలో విధుల నుంచి తొలగించిన గార్డును మళ్లీ తీసుకున్నట్టు చెబుతున్నారు. వర్సిటీ సెక్యూరిటీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని పలువురు కోరుతున్నారు.

యోగాంధ్రకు ముమ్మర ఏర్పాట్లు

- భీమిలిలో 70 కంపార్టుమెంట్ల ఏర్పాటు
- సింహాచలంలో వేద పాఠశాల, హైస్కూల్ విద్యార్థుల యోగాసనాలు

భీమునిపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రను విజయవంతం చేయడానికి భీమిలి బీచ్‌రోడ్‌లో ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతిరోజు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. యోగాంధ్రలో భాగంగా భీమిలి జోన్ చేపల తిమ్మాపురం నుంచి బీచ్‌రోడ్‌లో భీమిలి మార్లిన్ కే రెస్టారెంట్ వరకూ 70 యోగా కంపార్టుమెంట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, మంగమారిపేట గో కార్టింగ్ ప్రదేశం, కాపులుప్పాడ గ్రామకంఠం, నేరేళ్లవలస తదితర విశాల ప్రదేశాలలో యోగా కంపార్టుమెంట్‌లు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 5 లక్షల మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం మన్యం జిల్లా అదనపు డీఐజీ బీచ్‌రోడ్‌లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఎస్‌వీఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బిల్లలమెట్ట కాలనీలోని యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సింహాచలంలో..

సింహాచలం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రను పురస్కరించుకుని సింహాచల వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధీనంలో నడుస్తున్న వేదాగమ నాద పాఠశాల, హైస్కూల్ విద్యార్థులు భాగస్వామ్యం కానున్నారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేండ్ర త్రినాథరావు ఆదేశాల మేరకు వేదపాఠశాల ప్రిన్సిపాల్ జి శ్రీకాంతాచార్యులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భాను విద్యార్థులచేత యోగాసనాల వేయిస్తున్నారు. దేవస్థానం సిబ్బందితో పాటు విద్యార్థులు కూడా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు.



ఆసనాలు వేస్తున్న సింహాచలం వేదపాఠశాల విద్యార్థులు

యోగాంధ్రను విజయవంతం చేయాలి

పద్మనాభం- రూరల్: యోగాంధ్రను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర దళిత మోర్చా ప్రతినిధి ఉప్పాడ అప్పారావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 21న విశాఖ సాగర తీరాన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని మరోసారి గుర్తు చేశారు.

పద్మనాభం మండలంలో...

పద్మనాభం: ఈనెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనడానికి ప్రతీ గ్రామం నుంచి ప్రజలు తరలి వచ్చే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీడీవో ఎం.విజయకుమార్ చెప్పారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విశాఖపట్నంలో నిర్వహించే యోగా దినోత్సవంలో ప్రధాని నరేంద్రమోది పాల్గొంటున్న నేపథ్యంలో కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నారని అన్నారు.



భీమిలి బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేస్తున్న కంపార్టుమెంట్లు

విద్యా మిత్ర కిట్లు పంపిణీ

- ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను వినియోగించుకోవాలని సూచన

తగరపువలస, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): చిట్టివలస సంతపేట అంబేడ్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, నోట్ పుస్తకాలు, నిఘంటువులు అందించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వై. స్వామి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మధురవాడ: జీవీఎంసీ 7వ వార్డులో వాంబేకాలనీ జడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర (ఎస్‌ఆర్‌కెవిఎమ్) కిట్లు ను వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూట్లు, బెల్టు, యూనిఫామ్, పుస్తకాలు కిట్‌గా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. విద్యార్థుల తల్లుల ఖాతాలో ప్రభుత్వం తల్లికి వందనం జమ చేసిందన్నారు. విద్యార్థులు విద్యా మిత్ర కిట్లను సద్వినియోగం చేసుకోవాని సూచించారు. అనంతరం కార్పొరేటర్ వాంబేకాలనీలోని సచివాలయాను సందర్శించారు.

పద్మనాభం-రూరల్: రాష్ట్రంలో కూటమి హయాంలో మార్పులో చోటుచేసుకుంటున్నాయి. మహానుభావులు పేరుతో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సర్వేపల్లిరాధా కృష్ణ పేరుతో విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేస్తున్నారు. ఈ విద్యామిత్ర కిట్లలో పుస్తకాలు, నిఘంటువులు, యూనిఫాం, బూట్లు, బెల్టులు ఇలా అన్నిటి మీద సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పేరు, లోగోతోనే ఉన్నాయి వాటి మీద మరే బొమ్మలు లేవు. మండలంలో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 7 యూపీ పాఠశాలలు, 42 ప్రాథమిక పాఠశాలల్లో 99 శాతం విద్యార్థులకు ఇప్పటికే కిట్లను పంపిణీ చేశారు. ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డొక్కాసీతమ్మ పేరు మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు.



విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే గంటాను కలిసిన అదనపు సీడీపీవో సంతోషి కుమారి

భీమునిపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును మంగళవారం భీమిలి ఐసీడీఎస్ ప్రాజెక్టు అదనపు సీడీపీవో చందక సంతోషికుమారి మంగళవారం ఎంవీపీ కాలనీలో ఉన్న ఎమ్మెల్యే ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు విఘ్నేశ్వర ఫొటోను బహూకరించారు. బదిలీలో భాగంగా ఆమె ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.



ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందిస్తున్న సీడీపీవో

గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈవో పొన్నగంటి రమణ

పద్మనాభం-రూరల్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకంలో విద్యార్థుల తల్లుల ఖాతాలకు వివిధ కారణాల వల్ల డబ్బులు జమకాని వారికోసం మంగళవారం నుంచి ప్రభుత్వం గ్రివెన్స్ ఏర్పాటు చేసినట్టు స్థానిక ఎంఈవో పొన్నగంటి రమణ తెలిపారు. ముందుగా సచివాలయానికి వెళ్లి ఏ కారణంతో రిజెక్టు అయ్యిందో తెలుసుకోవాలని సూచించారు. అనంతరం వారు అడిగిన పత్రాలతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల జెరాక్సులు జత చేసి అప్‌లోడ్ చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అప్పన్నకు వైభవంగా గరుడసేవ



అప్పన్న గరుడవాహన సేవలో భక్తులు

సింహాచలం, జూన్ 17(ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామికి అత్యంత వైభవంగా గరుడసేవ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభాతారాధనల తరువాత ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని గరుడ వాహనంపై అధిష్ఠంపజేశారు. ఈ సందర్భంగా అలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు గొత్రనామాలతో పూజలు చేయించుకున్నారు. అనంతరం భక్తులకు శేషవస్త్రాలు ప్రసాదాలు పంపిణీ చేశారు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన

భీమునిపట్నం (రూరల్) జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేఖవానిపాలెం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం నూతన ఎంపీడీఓ కేవీ. నర్సింహారావు ఇతర అధికారులు సందర్శించారు. అక్కడ జరుగుతున్న వివిధ అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సంపద తయారీ కేంద్రం వల్ల లాభాలను వివరించారు. కేంద్ర చుట్టూ మొక్కలు పెంచాలని సూచించారు. స్థానిక నాయకులు ఇతర సిబ్బంది ఈ కేంద్రం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పంచాయతీ అధికారి రమేశ్ నాయుడు తరితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతల ఉత్సవం

సాగర్‌నగర్, జూన్17(ఆంధ్రజ్యోతి): గుడ్లవానిపాలెం ఆరాధ్య దైవాలులైన ముత్యాలమ్మ, భూలోకమ్మ, పోలమాంబ అమ్మవార్ల ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతకు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవార్లకు కుంకుమపూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ, గ్రామపెద్దలు పర్యవేక్షించారు.

వాకర్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

- పీఎం.పాలెం ఎస్ఐ భాస్కర్

కొమ్మాది, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): వాకర్స్ 2020 సంఘం సభ్యులు చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు ప్రశంసానీయమని పీఎం పాలెం ఎస్సై భాస్కర్ అన్నారు. మంగళవారం జీవీఎంసీ 6వ వార్డులో పీఎం పాలెం కాలనీలో మాజీ రాష్ట్రపతి జ్ఞానిజైల్‌సింగ్ అవార్డు గ్రహీత సీనియర్ పాత్రికేయుడు బసవబోయిన ఆనందరావును నూతన జర్నలిస్టు కార్యవర్గ సభ్యులను, వాకర్స్ 2020 సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై భాస్కర్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో జర్నలిస్టులు వాస్తవాలకు అండగా నిలబడతారని అన్నారు. శాంతి, భద్రతల రక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2020వాకర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు శేఖర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం



సింహాచలం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అరిష్టాలు తొలగి వ్యాపారాభివృద్ధి జరగాలని సింహగిరి దుకాణాల సముదాయం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చందనోత్సవం సమయంలో దాకాణ సముదాయానికి చేరువలో గోడ కూలి ఏడుగురు మృతిచెందిన ఘటన తరువాత తమ వ్యాపారాలు గణనీయంగా తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సంఘ అధ్యక్షుడు తెలిపారు. ఇందులో భాగంగా వర్తక సంఘం సభ్యులంతా హనుమాన్ చాలీసా 51 సార్లు ముక్తకంఠంతో పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే గంటాకు వినతి

తగరపువలస, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కార్మికశాఖ అధికారులు మంత్రులు సమక్షంలో చిట్టివలస జూట్‌మిల్లు యాజమాన్యం కుదుర్చుకున్న అగ్రిమెంట్‌ను అమలు చేయలేదని ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాని కార్మిక సంఘాల నాయకులు మంగళవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. అగ్రిమెంటుకు భిన్నంగా జూట్‌మిల్లు ఆధీనంలో ఉన్న భూములను అమ్మడానికి ప్రయత్నాలు చేస్తోందని వాపోయారు. రిజిస్ట్రేషన్లు జరగకుండా, ఆన్‌లైన్‌లో ఎటువంటి మార్పులు జరగకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే గంటాను కోరారు. అనంతరం కార్మిక శాఖ అధికారులకు కూడా వినతి ప్రత్రాని అందించారు. జీరు వెంకటరెడ్డి చిల్ల వెంకటరమణ (ఐఎన్‌టీయూసీ), దల్లి అప్పలరెడ్డి మునకాల ఆదినారాయణ (కాంగ్రెస్ కార్మికసంఘం), కొండపు ఈశ్వరరావు చిల్ల రామ్‌పైడీ (ఏఐటీయూసీ) మద్దిల గురుమూర్తి, సాడి అచ్చారావు (టీఎన్‌టీయూసీ)లు ఈ వినతి ప్రత్రం పై సంతకాలు చేశారు. అలాగే పెండిగ్ కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటిలో భాగంగా పెండిగ్‌లో ఉన్న బదిలీ దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కొత్తగా వచ్చేవారికి అప్రంటీస్ ద్వారా అవకాశం కల్పించాలని కోరారు



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందిస్తున్న జూట్ కార్మిక సంఘాల నాయకులు

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కేశవ కాంత్

భీమునిపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రధానిగా నరేంద్ర మోది 11 ఏళ్ల సుపరిపాలనలో అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత బీజేపీ కార్యకర్తలదేనని పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కేశవ్ కాంత్ అన్నారు. మంగళవారం పట్టణములోని గాడు వీధిలో ఉన్న నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని నాయకులు సంకల్పం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా అప్పన్న నిత్యకల్యాణోత్సవం

సింహాచలం, జూన్ 17(ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీ నృసింహస్వామికి ఆర్జిత నిత్య కల్యాణోత్సవం నేత్రపర్వంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేకువజామున స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు యథావిధిగా జరిపించారు. గోవిందరాజు స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కంకణ ధారణ, యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్రా బెల్లం, మాంగళ్యధారణలు కావించారు.



తలంబ్రాలు చూపుతున్న అర్చకులు

అంతర్జాతీయ కరాటే పోటీలకు నగర క్రీడాకారులు



కోచ్‌లతో కరాటే క్రీడాకారులు

కొమ్మాది, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 19 నుంచి 25 వరకు మలేషియా కరాటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో కౌలాలంపూర్‌లోని జరగనున్న 24వ మిలో ఇంటర్నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌కు ఐదుగురు క్రీడాకారులు ఎంపిక అయ్యారని ఎస్‌ఎస్‌కేఏ ఇండియా కోచ్ షిహాన్ సంజయ్ ఇంగోల్ తెలిపారు. మంగళవారం పీఎం పాలెంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం నుంచి కోచ్ షిహాన్ సంజయ్ ఇంగోల్, ఆంధ్రప్రదేశ్ చీఫ్ పీవీ.రమణమూర్తి ఆధ్వర్యంలో మలేషియా వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో భారతదేశం నంచి సంజయ్ ఇంగోల్, పి.ఎం.దినేశ్, కె.కేశవ, పి.వి.గోవర్ధన్‌సాయి, కిషన్ సాయి వివిధ విభాగాల్లో పాల్గొంటున్నారని తెలిపా రు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీలకు విశాఖ క్రీడాకారులు ఎంపికవడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా కీడాకారులను పలువురు అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటి దేశానికి గౌరవం తీసుకురావాలని, ముఖ్యంగా నగర ఖ్యాతి ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

గీతం సైన్స్ కోర్సుల్లో అడ్మిషన్లు

సాగర్‌నగర్, జూన్17(ఆంధ్రజ్యోతి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశానికి 22న గీతం అడ్మిషన్ టెస్ట్(గ్యాట్-2025) నిర్వహిస్తున్నట్టు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి తెలిపారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్ ,కంప్యూటర్ సైన్స్ విత్‌కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంత్సరాల బీసీఏ(ఆనర్స్) కోర్సులు, 3సంవత్సరాల బీసీఏ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అప్లైడ్ మ్యాథ్స్ బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటాసైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్ ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరానన్‌మెంటల్ సైన్స్‌లలో 2సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు ఎంసీఏ కోర్సు నిర్వహిస్తున్నామని తెలపారు. ఈ కోర్సులకు 19 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు గీతం వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చన్నారు.

పాఠశాలలో 3,4,5 తరగతులను కొనసాగించాలని విద్యా కమిటీ సభ్యుల వినతి

పద్మనాభం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇసకలపాలెం ఎంపీపీ పాఠశాలలో 3, 4, 5 తరగతులను కొనసాగించాలని పాఠశాల యాజమాన్య కమిటీ ఎంపీడీఓ విజయకుమార్‌కు వినతి పత్రం అందజేసింది. ఇప్పటి వరకు తమ పాఠశాలలో ఒకటి రెండు తరగతులు నిర్వహించి 3, 4, 5 తరగతులు పద్మనాభంలోని మోడల్ ప్రాథమిక పాఠశాలలో కలపడం వల్ల విద్యార్థులకు దూరంగా ఉందని, పైగా రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఉన్నదని కమిటీ సభ్యులు ఎంపీడీవోకు విన్నవించుకున్నారు. ఇదివరకే తల్లిదండ్రులు కూడా తమకు వినతి పత్రాని అందజేశారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఇప్పటికైన అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు.

అక్టోబరులో మహిళల క్రికెట్

... 5వ పేజీ తరువాయి

వన్డే వరల్డ్ కప్ టోర్నీలో భాగంగా అక్టోబరు 9న ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్ మహిళల జట్టు దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

విశాఖలో మ్యాచ్‌ల షెడ్యూల్

అక్టోబరు 9న భారత్-దక్షిణాఫ్రికా; అక్టోబరు 10న న్యూజిలాండ్-బంగ్లాదేశ్; అక్టోబరు 12న భారత్-ఆస్ట్రేలియా; అక్టోబరు 13న దక్షిణాఫ్రికా-బంగ్లాదేశ్; అక్టోబరు 16న ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ తలపడతాయి.

'సాయి శ్రేయాస్'కు షాక్

... 5వ పేజీ తరువాయి

మందుల తయారీలో తీసుకోవలసిన భద్రతపై అవగాహన కల్పించడం వంటివి అక్కడ అమలు చేయడం లేదు.

- మందులను అర్హత పొందిన నిపుణుల పర్యవేక్షణలో తయారుచేయాలి. కానీ అక్కడ అలా చేయడం లేదు. అర్హత లేనివారే అన్ని పనులు చేస్తున్నారు.
- ప్రతి మందును బ్యాచ్‌ల వారీగా తయారుచేసి బయటకు పంపుతారు. అవన్నీ సక్రమంగా ఉన్నాయని నిపుణులు సర్టిపై చేయాలి. కానీ అర్హత లేనివారితో ఈ పనులన్నీ చేయిస్తున్నారు.
- కంపెనీలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) ఏదీ అమలు చేయడం లేదు. దేనికీ సరైన రికార్డులు లేవు.
- ప్రాసెసింగ్ ప్రక్రియలో పాల్గొన్న వారికి సరైన భద్రతా పరికరాలు లేవు.
- ప్రమాదం జరిగినప్పుడు ఈటీపీతో అనుసంధానమైన స్క్రబ్బర్ స్విచ్ ఆన్ చేయలేదని గుర్తించారు.
- ఏ మందు తయారీలో ఏ వ్యర్థాలు ఎంత పరిమాణంలో వస్తాయో సంస్థ వద్ద అంచనాలు లేవు. ముందస్తు జాగ్రత్తల కోసం తీసుకోవలసిన ప్రణాళిక లేదు. ఇవన్నీ పరిశీలించిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఉత్పత్తుల తయారీ నిలిపివేయాలని ఆదేశించింది.

పరిమితికి మించి వీఓసీ

గది ఉష్ణోగ్రత వద్ద గాలిలో కలిసిపోయే వ్యర్థాలను 'ఓలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్' (వీఓసీ) గా వ్యవహరిస్తారు. ఎక్కడైనా విషవాయువులు గాలిలో కలిసినట్టు తెలిసినా, వాసన వచ్చినా వీఓసీని పరికరాల ద్వారా కొలుస్తారు. సాయి శ్రేయాస్‌లో హెచ్2ఎస్ విడుదలై ఇద్దరు చనిపోయిన తరువాత కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మరుసటిరోజు వెళ్లి వీఓసీని నమోదు చేశారు. ఈటీపీ, స్టోరేజీ ట్యాంకు, ప్లాంటు లోపల 107-114 పీపీఎం ఉన్నట్టు నమోదైంది. ఇది చాలా...చాలా ప్రమాదకర స్థాయి. భరించలేని దుర్గంధం వస్తుంది. ఆ స్థాయిలో హెచ్2ఎస్ విడుదలై పర్యావరణానికి హాని కలుగజేసినందున ఇకపై ఉత్పత్తులు చేయకూడదని ఏపీపీసీబీ ఆదేశించింది.

భారీ వాహనాల బీభత్సం

... 5వ పేజీ తరువాయి

సరకును లేదంటే పోర్టు నుంచి బొగ్గును తిరిగి తీసుకువెళ్లడం చేస్తున్నారు. ఈ భారీ వాహనాల డ్రైవర్లు విపరీతమైన వేగంతో వాహనాన్ని నడుపుతుంటారు. ఈ క్రమంలో ఏదైనా అనుకోని కారణంతో ముందువెళ్లే వాహనాలు ఆగితే...వేగాన్ని నియంత్రించుకోలేక వెనుక నుంచి ఢీకొడుతున్నారు. దీనివల్ల ముందువెళ్లే వాహనాలతోపాటు అందులో ప్రయాణించేవారి ప్రాణాలకు నష్టం వాటిల్లుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 15న హనుమంతవాక జంక్షన్ నుంచి వెంకోజీపాలెం వైపు వస్తున్న కారును వెనుక నుంచి వస్తున్న భారీ సరకు రవాణా లారీ ఢీకొంది. దీంతో కారు రోడ్డుపై బోల్తాపడింది. అదృష్టవశాత్తూ కారులో ప్రయాణించేవారంతా స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఆ తరువాత కూడా అటువంటి ప్రమాదాలు అనేకం జరిగాయి. తాజాగా సోమవారం మర్రిపాలెం వద్ద భారీసరకు రవాణా లారీ అపరిమిత వేగంతో గురుద్వారా వైపు వస్తూ ముందు వెళుతున్న కారును పక్క నుంచి ఢీకొట్టింది. కారును కొన్ని మీటర్లు దూరం లారీ లాక్కుపోయింది. ఈ ఘటనలో కారు బాగా ధ్వంసం కాగా, అందులో ప్రయాణిస్తున్న నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది. కారును ఈడ్చుకుపోవడం చూసిన వారంతా భయాందోళనకు గురై పెద్దగా కేకలు పెడుతూ లారీ వెనుక పరుగుపెట్టారు. అందులో ఉన్నవారంతా చనిపోయివుంటారని ఆందోళన చెందారు. అయితే కారు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ అందులో ఉన్నవారికి ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

భారీ లారీలను నగరంలోకి రాకుండా చేయాలి

సరకు రవాణా చేసే భారీ లారీలు పగటిపూట కూడా ఇష్టారాజ్యంగా తిరగడంపై నగరవాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. భారీ వాహనాలు నిషేధ వేళల్లో విచ్చలవిడిగా తిరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. భారీ లారీల కారణంగా తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతున్నా కనీసం చలనం లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగర ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సబ్సిడీ రుణాలకు నిరీక్షణ

... 5వ పేజీ తరువాయి

రుణంగా ఇవ్వనుండగా, లబ్ధిదారులు వాటాగా రూ.0.84 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. కనిష్ఠంగా లక్ష రూపాయలు నుంచి గరిష్ఠంగా నాలుగు లక్షల రూపాయల వరకూ సబ్సిడీ లభిస్తుంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలకు సుమారు తొమ్మిది వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే, అంతా రుణాల కోసం ఆశగా ఎదురుచూస్తు న్నారు. అయితే బీసీ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రక్రియ రెండు నెలల నుంచి, ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రక్రియ నెల రోజులుగా నిలిచిపోయింది. దీంతో దరఖాస్తుదారుల్లో ఆందోళన నెలకొంది. గడిచిన ఐదేళ్ల నుంచి రుణాలు అందించనందున, యూనిట్ల సంఖ్య పెంచాలని పలువురు ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ప్రక్రియకు బ్రేక్ పడిందంటున్నారు. జిల్లాలకు యూనిట్లు పెంచడంతోపాటు మరిన్ని నిధులు అందించే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి ప్రస్తుతం 32 కేటగిరీల్లో మాత్రమే రుణాలు అందించేలా ప్రక్రియను చేపట్టారు. ఈ కేటగిరీలను మరింత పెంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు చెబుతున్నారు. ఇందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని, దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

నేటి నుంచి ఆర్కే బీచ్ రోడ్డు మూసివేత

... 5వ పేజీ తరువాయి

ఇబ్బందులు ఎదురు కాకూడదన్న ఉద్దేశంతో కొన్ని రకాల ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకూ ఆర్కే బీచ్‌రోడ్డు (ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పార్కు హోటల్ జంక్షన్ వరకూ)ను మూసివేయనున్నట్టు తెలిపారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. ఈ నెల 19-21 మధ్య పార్కు హోటల్ నుంచి భీమిలి బీచ్ వరకూ వాహనాల రాకపోకలు నిలిపివేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సూచనలు పాటించి పోలీసులకు సహకరించాలని సీపీ బాగ్చి కోరారు.

యోగా సందడి

.... 5వ పేజీ తరువాయి

చాలా స్పష్టంగా చెప్పారు. ఆసనాలు వేసేవారినే అనుమతించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పది వేల మందితో పోలీసు బందోబస్తు పెట్టారు. తీరం పొడవున ఎక్కడ ఎటువంటి ఘటన జరిగినా రికార్డు అయ్యేలా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి వంద మందికి ఒక టాయిలెట్, ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఒకవేళ వర్షం పడితే బీచ్ రోడ్డులో కార్యక్రమం నిర్వహించడం ఇబ్బందిగా ఉంటుందని ప్రత్యామ్నాయంగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో మరో వేదిక ఏర్పాటుచేశారు. అక్కడ 25 వేల మంది గిరిజన యువతతో కార్యక్రమం నిర్వహించడానికి అన్ని పనులు పూర్తిచేశారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలను తీసుకురావడానికి వేలాది బస్సులు పెట్టారు. ఉన్నతాధికారులు ఏర్పాట్లపైన, ప్రజాప్రతినిధులు జన సమీకరణపైనా వేర్వేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ లక్ష్యాలు నిర్దేశించుకుంటున్నారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి సమష్టిగా పనిచేస్తున్నారు.

వ్యక్తిని గాయపరిచిన ఇద్దరి అరెస్టు

పెదగంట్యాడ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ వ్యక్తిని గాయపరిచిన ఇద్దరిని న్యూపోర్టు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓ మద్యం షాపు దగ్గర సోమవారం రాత్రి అల్లిపురానికి చెందిన అనిల్‌కుమార్, గాజువాకకు చెందిన శ్రీనివాస్ మద్యం సేవిస్తున్నారు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న బహదూర్‌ను పిలిచి గొడవకు దిగారు. బీరు బాటిల్‌తో ఆయన తలపై కొట్టడంతో బహదూర్‌కు గాయమయింది. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్ విభాగంలో లేడల్‌కు రంధ్రం

- కొద్దిమేర ద్రవపు ఉక్కు నేలపాలు

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్ స్టీల్ మెల్ట్ షాప్ (ఎస్ఎంఎస్)-2 విభాగంలో మంగళవారం లేడల్ (ద్రవపు ఉక్కు తరలించే యంత్రం)కు రంధ్రం పడడంతో కొద్దిపాటి ద్రవపు ఉక్కు నేలపాలైంది. ఇందుకు సంబంధించి కార్మిక వర్గం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వున్నాయి. ఎస్ఎంఎస్-2 విభాగంలోని లేడల్ ఫర్నేస్ (ఎల్ఎఫ్)-1లో ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతుండగా లేడల్‌లోని ద్రవపు ఉక్కును మిషన్‌పై పెడుతున్న తరుణంలో లేడల్‌కు రంధ్రం పడడంతో అందులో నుంచి కొద్దిపాటి ద్రవపు ఉక్కు నేలపాలైంది. దీంతో అప్రమత్తమైన ఉద్యోగులు వెంటనే ద్రవపు ఉక్కును పక్కనే ఉన్న భారీ లేడల్‌లోకి తరలించారు. ఈ సంఘటన వల్ల ఉత్పత్తికి ఎటువంటి నష్టం కానీ అంతరాయం గానీ వాటిల్లలేదు. ఉత్పత్తి ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోంది.

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు


అలంకరణలో స్వామి వారు

ఎంవీపీ కాలనీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆరో సెక్టరులోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఉన్న శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్ఠా వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మూల విరాట్టుకు మహాన్యాస పూర్వక రుద్రపఠనం, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం వంటివి నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకం, నివేదన, లంకరా, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం ప్రతిష్ఠావార్షిక కల్యాణంలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా పైడిమాంబకు పూజలు


ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రతాప్‌రుద్ర

ఆరిలోవ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 13వ వార్డులో గల ఎస్ఎస్ఎన్ నగర్‌లో మంగళవారం పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు ప్రతాప్‌రుద్ర. 13వ వార్డు కారొరేటర్ కెల్ల సునీత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

డీఈవోకు ఉపాధ్యాయ సంఘాల అభినందనలు

» బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంపై హర్షం

ఆరిలోవ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ ఆదివారంతో ప్రశాంతంగా ముగిసినట్టు ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహించినందుకు డీఈవో ప్రేమ్‌కుమార్‌ను పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. వీరిలో విశాఖపట్నం జిల్లా డీసీఈబీ సెక్రటరీ సత్యనారాయణ (కిట్టు మాస్టర్), ఎస్టీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమంది పైడిరాజు, ఉపాధ్యక్షుడు వరహాలు దొర, పీడీ అసోసియేషన్ అధ్యక్షుడు లలితకుమార్, స్కూలు గేమ్స్ సెక్రటరీ దేవుడు తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

- ● డ్రాగన్ 3డీ : జగదాంబ
- ● బల్లెరినా : రమాదేవి
- ● గేంబ్లర్స్ : శారద
- ● థగ్ లైఫ్ : మెలోడీ, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- ● భైరవం: శ్రీకన్య, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- ● సింగిల్ : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- ● శుభం: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 20, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 20, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 34, బీరకాయలు 30, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 20, క్యారెట్ 40 దొండకాయలు 20, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)52, బరబాటి 32, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 70, బద్దచిక్కుడు 50, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 26, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 30, కంద 56, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండ ఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)	(వంద - రూ.లలో)
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు	బ్యాగ్
రైతు ధర	77
లైవ్ ధర	97
విత్ స్కిన్	164
స్కిన్‌లెస్	174


ఎంవీపీ కాలనీ : ఎంవీపీ స్పోర్ట్స్ ఎరీనాలో యోగా చేస్తున్న మేయర్, డెప్యూటీ మేయర్ తదితరులు


మద్దిలపాలెం : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు


ఆరిలోవ : సదస్సులో మాట్లాడుతున్న 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత

యోగాంధ్రలో భాగస్వామ్యం కావాలి

» మేయర్ పీలా శ్రీనివాసరావు పిలుపు » ఆసనాల సాధనలో పలువురు నేతలు, అధికారులు » పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు

ఎంవీపీ కాలనీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21న అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించనున్న యోగాంధ్రను నగరవాసులు విజయవంతం చేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎంవీపీ కాలనీలోని స్పోర్ట్స్ ఎరీనాలో మంగళవారం ఉదయం యోగ కార్యక్రమం నిర్వహించారు. ఆయనతో పాటు డెప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, శాసన మండలి మాజీ సభ్యుడు పీవీఎన్ మాధవ్, జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రపంచ రికార్డు దక్కించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని, విశాఖ కీర్తిని ప్రపంచానికి తెలిసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.ఉషశ్రీ, గొలగాని వీరారావు, బిపిన్ కుమార్ జైన్, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, రాము, ఇప్పినాయుడు, కనకమహాలక్ష్మి, మల్లయ్యనాయుడు, హేమావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని జీవీఎంసీ 13వ కార్పొరేటర్ కెల్ల సునీత వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. కోరారు. మంగళవారం 13వ వార్డులోని ఆఖరి బస్టాప్ వద్ద గల ముస్లిం కల్యాణ మండపంలో యోగాంధ్ర నిమిత్తం సచివాలయం సిబ్బంది, ఆర్పీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ వార్డులో గల 9 సచివాలయాలు ఉన్నాయని, ఒక్కో సచివాలయ పరిధి నుంచి కనీసం 400 మంది యోగాంధ్రకు హాజరయ్యేలా చూడాలన్నారు.కార్యక్రమంలో ధర్మారావు, పెరేష్ రమణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిలపాలెంలో..

మద్దిలపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డులో మంగళవారం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు బొట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో యోగాంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. సచివాలయాల సిబ్బంది, ఆర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు వార్డులో తిరిగి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణమాట్లాడుతూ యోగాంధ్రలో ప్రతి మహిళా పాల్గొని విశాఖను ప్రపంచ రికార్డు సాధించడంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. డ్వాక్రా సంఘాల మహిళలు తమ బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంత మహిళలకు అవగాహన కల్పించి ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేలా చేయాలని కోరారు. నగరంలో 5 లక్షల మందితో యోగా నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, 22వ వార్డు నుంచి కనీసం 4 వేల మందితో మనం ఈ కార్యక్రమ విజయంలో పాలుపంచుకోవాలన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, దువ్వి రాజ్‌కుమార్, ముగడ రాజారావు, ఆర్పీలువిజయలక్ష్మి, భారతి,అమ్మాజీ,మహిళలు పాల్గొన్నారు.

పెదవాల్తేర్‌లో..

పెదవాల్తేరు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం జీవీఎంసీ 19వ వార్డు లాసన్స్ బే కాలనీ పార్కులో యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ట్రైనింగ్ తీసుకుంటున్న పదేళ్ల బాలుడు కార్తికేయ ఆధ్వర్యంలో పెదజాలారిపేట, వాసువానిపాలెం, శివగణేష్‌నగర్, జాలరి ఎండాడ తదితర గ్రామల్లో డ్వాక్రా మహిళలు, కలంజయం సంఘాలు, సచివాలయం సిబ్బంది, పొదుపు సంఘాల ఆర్పీలకు సుమారు 300 మంది మహిళలకు యోగాలో మెలకువలు నేర్పించారు.


పెదవాల్తేర్ : ఆసనాలు నేర్పిస్తున్న పదేళ్ల చిన్నారి కార్తికేయ

మద్దిలపాలెం బస్ కాంప్లెక్సులో యోగాంధ్ర క్యూఆర్‌కోడ్


క్యూ ఆర్ కోడ్‌ను ప్రారంభిస్తున్న ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు కోరారు. ఈ మేరకు మద్దిలపాలెం కాంప్లెక్సులో ఏర్పాటు చేసిన యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యోగాంధ్రలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. డిపో మేనేజర్ అరుణకుమారి, స్టేషన్ ఇన్‌చార్జి మూర్తి, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజార్‌లో రైపెనింగ్ గోదాం పునః ప్రారంభం


రైపెనింగ్ ఛాంబర్‌లో మగ్గపెట్టిన అరటి గెలలు

ఎంవీపీ కాలనీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ రైతు బజారులో కొంతకాలంగా మూలపడి ఉన్న రైపినింగ్ చాంబర్ (పండ్లు మగ్గపెట్టే గోదాం)ను మంగళవారం మళ్లీ వినియోగంలోకి తీసుకొచ్చారు. మరమ్మతులు చేపట్టిన ఈ గోదాంలో మంగళవారం సుమారు 14 టన్నుల అరటి గెలలను ఉంచారు. చాంబర్‌లోకి ఇథలిన్ గ్యాస్ పంపించడం ద్వారా కృత్రిమ వేడి పుట్టించి అరటి కాయలు మగ్గేలా చేస్తారు. ఇవి రంగుతేలి పండ్లుగా మారుతాయి. మామిడి కాయలను కూడా ఇందులో ఉంచవచ్చు. ప్రస్తుతం పచ్చిగా ఉన్న పళ్లను రసాయనాలు వినియోగించి పండ్లుగా మారుస్తున్నారు. ఇవి మనం తినడం వల్ల రసాయనాలు శరీరంలోకి ప్రవేశించి క్యాన్సర్ వంటి ప్రమాదకర రోగాల బారిన పడుతున్నాం. రైతులకు ఈ చాంబర్‌లను ఉచితంగా వినియోగించుకునే అవకాశం కల్పించడం వల్ల కృత్రిమంగా పండించే అవసరం ఉండదు. వినియోగదారులకు కూడా ఆరోగ్యకరమైన పండ్లను అందించే వీలు కలుగుతుంది.

ఏయూ పూర్వ విద్యార్థుల భవిష్యత్తు కార్యకలాపాలపై వర్క్‌షాప్


సమ్మేళనంలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏయూ వీసీ రాజశేఖర్ తదితరులు

వెంకోజీపాలెం, జూన్ 17(ఆంధ్రజ్యోతి) : ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం (ఏఏఏ) ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఏయూలో సంఘం లక్ష్యం, దార్శనికత, సంఘం విలువలపై ఉన్నత స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఏయూ వీసీ జీపీ రాజశేఖర్, రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయరావు, ఏయూ రెక్టార్ ఎన్.కిషోర్‌బాబులతో పాటు జీఎంఆర్ గ్రూప్ అధినేత ఏఏఏ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జీఎం రావు, జీఎంఆర్ గ్రూప్ సభ్యుడు బీవీఎన్ రావు హాజరూ ఏఏఏ భవిష్యత్తు దార్శనికత, కార్యకలాపాలపై వివరణాత్మక చర్చలు నిర్వహించారు. కొత్తగా పునరుద్ధరించిన ఏఏఏ వెబ్‌సైట్‌ను ప్రముఖుల సమక్షంలో అధికారికంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్‌లు, ఏయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ ఏయూ ప్రొఫెసర్లు, ఆర్.రామకృష్ణ, ఇతర ప్రముఖ ఏయూ వాటాదారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు అరకొరగా కొబ్బరినూనె పంపిణీ

» మేయర్‌కు పలువురు కార్పొరేటర్లు ఫిర్యాదు

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, శాశ్వత కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బుల పంపిణీ అరకొరగానే సాగుతోందని కొంతమంది కార్పొరేటర్లు మేయర్ పీలా శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యపరిరక్షణలో భాగంగా జీవీఎంసీ ఒక్కో కార్మికుడికి మూడునెలలకు ఒక లీటర్ కొబ్బరినూనె, నెలకు ఒక సబ్బు అందజేస్తుంది. ఈ ఏడాది ఆరువేల మంది అవుట్‌సోర్సింగ్, వెయ్యిమంది శాశ్వత కార్మికులకు వీటిని సరఫరా చేసేందుకు టెండర్లు పిలిచింది. కాంట్రాక్టరు వాటిని వార్డులవారీగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అందజేసేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఒక్కోవార్డులో సంబంధిత కార్పొరేటర్ చేతుల మీదుగా కార్మికులకు అందజేయాల్సి ఉంటుంది. కానీ కొంతమంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పక్కదారి పట్టించేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు ఇదే అంశాన్ని ప్రస్తావించడంతోపాటు మేయర్‌కు ఫిర్యాదుచేశారు. దీనివల్ల కార్మికులు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై అప్రమత్తమైన అధికారులు వార్డుల వారీగా వాటిని కార్పొరేటర్ సమక్షంలోనే కార్మికులకు అందజేయాలని ఆదేశించారు.

అధ్యాపకురాలికి సన్మానం


ప్రసన్నను సన్మానిస్తున్న అధ్యాపకురాలు

మద్దిలపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పొందిన డాక్టర్ వీఏఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయనశాస్త్ర అధ్యాపకురాలు డీఎస్ఎల్ ప్రసన్నకు మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ విజయబాబు ఆధ్వర్యలో సన్మానించారు.

మహిళను చెట్టుకు కట్టేసి హింసించడం సిగ్గుచేటు

» ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

మద్దిలపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : మహిళను చెట్టు కట్టేసి హింసించడం సభ్య సమాజం సిగ్గుపడే ఘటన అని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆక్షేపించారు. మద్దిలపాలెంలోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఈ ఘటన జరగడం దారుణమన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, అందుకే మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు.

వైభవంగా కనకదుర్గ అమ్మవారి మారువారం పండుగ


పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

వెంకోజీపాలెం, జూన్ 17(ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ పరిధిలోని 16వ వార్డు ఇసుకతోటలో వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారి మారువారం పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారు జాము నుంచి గ్రామంలోని మహిళలు, పెద్దలు, యువకులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్, గాజులను సమర్పించి, అమ్మవారిని భక్తితో కొలిచారు. శ్రీకృష్ణ ఉమామహేశ్వర సాయి దుర్గ యాదవ సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పండుగలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారిని కొలిచారు. ఈ సందర్భంగా విశాఖ మార్కెటింగ్ కమిటీ సభ్యురాలు నారు శోభ గ్రామంలోని మహిళలందరితో కలిసి అమ్మవారికి సారెను ఊరేగించి, అనంతరం అమ్మవారికి సమర్పించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 22న ఉత్సవాల్లో భాగంగా మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి వెంకటకృష్ణ, సంఘం గౌరవ అధ్యక్షులు గొలగాని అప్పారావు, బొట్టా శివ, ఈగల సత్యం, ఉపాధ్యక్షులు పల్లా అప్పారావు, ప్రసాది అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఒమ్మి గోపికృష్ణ, కోశాధికారి గొలగాని రాజు, సహాయ కోశాధికారి గొలగాని రామచంద్రరావు, సహాయ కార్యదర్శి ముగడ చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఈగల రమణ, ఒమ్మి గోపీనాథ్, పల్లా శివ, కాకర రాము, రాజశేఖర్, ప్రసాది వినోద్, ప్రచార కార్యదర్శి ఉప్పిలి కృష్ణంనాయుడు ఇతర కమిటీ సభ్యులు పలువురు టీడీపీ నాయకులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.


అమ్మవారికి సారె తీసుకెళుతన్న విశాఖ మార్కెటింగ్ కమిటీ సభ్యురాలు నారు శోభ, మహిళలు

ఏయూ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్‌గా ఆచార్య హరనాథ్


ఆచార్య హరనాథ్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

వెంకోజీపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఏయూ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్‌గా సోషల్ వర్క్ విభాగాధిపతిగా ఎస్.హరనాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హరనాథ్‌కు పలువురు ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆచార్య ఎస్.హరనాథ్ గతంలో ఏయూ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సమన్వయకర్తగా సమర్థవంతంగా సేవలను అందించారు.

విద్యార్థులకు ఎస్ఆర్కే కిట్లు పంపిణీ


ఆరిలోవ :కిట్లు అందుకున్న విద్యార్థులు

ఆరిలోవ/ ఎంవీపీ కాలనీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ ప్రాంతంలోని తోటగరువు ప్రాథమిక పాఠశాల, జీవీఎంసీ 18వ వార్డు పరిధి ఎంవీపీ కాలనీలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్లను మంగళవారం పంపిణీ చేశారు.


కిట్లు అందుకున్న ఆనందంలో విద్యార్థులు

23న ఒలింపిక్ డే రన్

విశాఖపట్నం స్పోర్ట్స్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 23న బీచ్‌రోడ్డులో ఒలింపిక్ రన్ నిర్వహించనున్నట్లు ద ఒలింపిక్ సంఘం విశాఖ శాఖ ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఆక్వా కాంప్లెక్సు నుంచి నోవాటెల్ హోటల్ వరకు రన్ ఉంటుందన్నారు అంతర్జాతీయ, జాతీయ, వర్ధమాన క్రీడాకారులు, విద్యార్థులు, పీఈటీలు, ఫిజికల్ డైరక్టర్లు, కోచ్‌లు పాల్గొంటారని పేర్కొన్నారు.

సమగ్రశిక్షా సిబ్బంది బదిలీలకు అవకాశం

డాబాగార్డెన్స్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లాలోని సమగ్ర శిక్షా పరిధిలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది బదిలీలకు అవకాశం కల్పిస్తున్నట్టు అదనపు పథక సమన్వయకర్త జె.చంద్రశేఖరరావు తెలిపారు. బదిలీ కోరుకున్న అభ్యర్థులు నిర్ణీత ప్రొఫార్మాలో సంబంధిత అధికారుల ద్వారా ఎంఈఓ, హెచ్ఎం జిల్లా సమగ్రశిక్షా కార్యాలయానికి 21లోగా దరఖాస్తు సమర్పించాలని కోరారు.

ఆలయాల తొలగింపుపై నిరసన



నిరసన తెలియజేస్తున్న స్థానికులు

జ్ఞానాపురం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జ్ఞానాపురం ఎంఎస్ఎం కాలనీలో 50 ఏళ్లుగా ఉన్న పైడిమాంబ ఆలయం, ఆంజనేయస్వామి, ఈశ్వర దేవాలయాలను రైల్వే అధికారులు ప్లాట్‌ఫారాల విస్తరణ నిమిత్తం తొలగించే ప్రయత్నం చేస్తున్నారన్న సమాచారంతో స్థానికులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకొని నిరసన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పూజలు అందుకుంటున్న ఈ దేవాలయాలను విస్తరణ పేరిట తొలగించడం అన్యాయమని అన్నారు. అభివృద్ధికి అడ్డుపడబోమని, ప్రస్తుతం ఉన్న ఆలయాలను ఇదే ప్రాంతంలో వేరొక చోట ఏర్పాటు చేసుకునే విధంగా రైల్వే అధికారులు చర్యలు చేపడితే తమకు అభ్యంతరం లేదని వారు అన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని నినదించారు. ఈ కార్యక్రమంలో చుక్కా శ్యామ్‌సుందర్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఫ్రిజ్ బాక్సు



అక్కయ్యపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నరసింహనగర్ రైతుబజారులో ఫ్రిజ్ బాక్సు నిరుపయోగంగా ఉంది. దీన్ని కొద్ది రోజుల క్రితం తీసుకొచ్చి అలాగే వదిలేశారు. బజారులో విక్రయిస్తున్న కూరగాయలు, ఆకు కూరలు, ఇతర వస్తువులు మిగిలిపోతే అవి పాడవకుండా ఫ్రిజ్‌లో పెట్టేందుకు ఒక మినీ బాక్సును రైతుబజారుకు తీసుకొచ్చారు. కానీ దానిని ఎవరూ వినియోగించడం లేదు. ఆ ఫ్రిజ్ బాక్సు వచ్చినప్పటి నుంచి మూలన ఉంది. ఇంత మంది రైతులు కూరగాయలు భద్రపరచడానికి ఆ ఫ్రిజ్ బాక్సు చాలదు. దీన్ని ఎందుకు తీసుకొచ్చారో ఎవరికీ అర్థం కావడం లేదు. అధికారులు స్పందించి పెద్ద ఫ్రిజ్ బాక్సు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అక్టోబరులో మహిళల క్రికెట్

(5వ పేజీ తరువాయి)

వన్డే వరల్డ్ కప్ టోర్నీలో భాగంగా అక్టోబరు 9న ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్ మహిళల జట్టు దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

విశాఖలో మ్యాచ్‌ల షెడ్యూల్

అక్టోబరు 9న భారత్-దక్షిణాఫ్రికా; అక్టోబరు 10న న్యూజిలాండ్-బంగ్లాదేశ్; అక్టోబరు 12న భారత్-ఆస్ట్రేలియా; అక్టోబరు 13న దక్షిణాఫ్రికా-బంగ్లాదేశ్; అక్టోబరు 16న ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ తలపడతాయి.

'యోగాంధ్ర'ను విజయవంతం చేయండి

» జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపు



దక్షిణ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కూటమి నాయకులు

మహారాణిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విశాఖ బీచ్‌రోడ్డు వేదికగా ఈ నెల 21న యోగాంధ్ర పేరుతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. విశాఖ ప్రజలు విశేష సంఖ్యలో తరలివచ్చి యోగాసనాలు వేయాలని కోరారు. యోగాంధ్ర కార్యక్రమంపై మంగళవారం జిల్లా పరిషత్ జంక్షన్ అంకోశా భవనంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ నాయకత్వంలో సమావేశం జరిగింది. ఇన్‌చార్జి మంత్రి డోలా, ఎంపీ శ్రీభరత్, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో దక్షిణ నియోజకవర్గం నుంచి ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే యోగాంధ్ర కార్యక్రమానికి జనాన్ని తరలించి విశాఖ చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. బస్సు సౌకర్యం సహా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. దక్షిణ నియోజకవర్గం నుంచి 37 వేల మందికి సదుపాయాలు కల్పించటానికి సచివాలయ సిబ్బంది, ఇన్‌చార్జులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా స్థలాలు కేటాయించారు. ఈ సమావేశంలో టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, జనసేన ఇన్‌చార్జి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి పడాల అరుణ, బీజేపీ నాయకులు విజయానందరెడ్డి , ప్రకాష్‌రెడ్డి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్పొరేటర్లు, వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా యోగా విన్యాసాల సాధన



విశాఖ రైల్వే స్టేషన్‌లో సూర్య నమస్కారాల భంగిమలో ఔత్సాహికుల సాధన



ఎస్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ పాఠశాలలో విద్యార్థుల యోగాసనాలు

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహాలలో భాగంగా వాల్తేరు రైల్వేలో గురువారం వరకు యోగా సాధన కొనసాగుతుందని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. వాల్తేరు డివిజన్ పరిధిలోని విశాఖ, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం, అరకు, రాయగడ, కొరాపుట్, జగదల్‌పూర్ రైల్వేస్టేషన్ల ఆవరణలో మంగళవారం జరిగిన యోగా సాధనలో ఉద్యోగులు, సిబ్బంది, స్కౌట్ అండ్ గైడ్స్, సివిల్ డిఫెన్స్ వలంటీర్లు పాల్గొని ఆసనాల సాధన చేశారని పేర్కొన్నారు. 21న ఉదయం వాల్తేరు రైల్వే క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొని ఆసనాలు వేస్తారన్నారు. డీఆర్ఎం లలిత్ బొహ్రా మాట్లాడుతూ బాల్యం నుంచి యోగా సాధన అలవాటు చేయాలన్నారు. యోగాసనాల సాధన ద్వారా మానసిక, శారీరక సమతుల్యం పొందడమేకాక, ఆందోళన, ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చునని పేర్కొన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి సానుకూల దృక్పథాన్ని పెంచే యోగా సాధనను రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని యోగాసనాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

అక్కయ్యపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21న జరగనున్న యోగాంధ్ర దినోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరవ్వాలని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. గ్రేటర్ 26వ వార్డు ఎస్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం యోగాసనాలు వేశారు. ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీనివాస రావు, ఎన్‌సీసీ అధికారి ఎంఎస్‌వీ విశ్వనాథం, ఉపాధ్యాయులు నిర్మల, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో వైసీపీ శ్రేణుల చేరిక



జనసేనలో చేరినవారితో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ

సీతంపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరిజోన్స్, మాసిపోగు రాజుల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు అధ్యక్షులు సుమారు 150 మంది మంగళవారం జనసేనలో చేరారు. సీతంపేటలోని కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువాలు వేసి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తూ వార్డు అభివృద్ధి రూపురేఖలు మారుస్తామన్నారు. పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు. జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న బొమ్మలు



సత్యం కూడలి వద్ద ఇలా...

సీతమ్మధార, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నగర సుందరీకరణలో భాగంగా సత్యం కూడలిలో డివైడర్లపై ఏర్పాటు చేసిన జిరాఫీ బొమ్మలు, రంగు రంగుల ఉడత బొమ్మ చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అటుగా వాహనాలపై వెళ్లిన వారు అబ్బో. కొత్తగా ఉన్నాయే.. అంటూ కాస్త ఆగి చూసి వెళ్తున్నారు.

మాధవధారలో గెడ్డ పోరంబోకు స్థలం కబ్జా





గాంధీనగర్‌లో కబ్జా చేసిన స్థలం, పరిశీలిస్తున్న జనసేన నాయకురాలు ఉషాకిరణ్, స్థానిక నాయకులు

మురళీనగర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని మాధవధార గాంధీనగర్ నివాసిత ప్రాంతం పక్కనే ఉన్న గెడ్డ పోరంబోకు భూమిలో ఆక్రమణల్ని గుర్తించారు. స్థల ఆక్రమణపై అధికారులకు, నాయకులకు 51వ వార్డు జనసేన అధ్యక్షుడు గుడివాడ అప్పారావు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం పథకం ప్రకారం గెడ్డ పోరంబోకు స్థలంలో చెట్లు నరికేసి, తుప్పలు పూర్తిగా తొలగించి ఆకుపచ్చ పరదాలు చుట్టిన ఆక్రమణదారులు ప్రైవేటు స్థలంగా చూపించే ప్రయత్నం చేశారు. దాదాపు 400 గజాల వరకు స్థలాన్ని ఆక్రమించారు. అనంతరం జనసేన ఉత్తర నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పి.ఉషాకిరణ్ స్థానిక నాయకులతో కలసి ఆక్రమిత స్థలాన్ని సందర్శించారు. ఈ సమస్యను ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వ భూమిని కబ్జాకారుల నుంచి కాపాడేలా తక్షణ చర్యలు తీసుకుంటానని ఉషాకిరణ్, గుడివాడ అప్పారావులకు హామీ ఇచ్చారు. గాంధీనగర్ వాసుల వినియోగం కోసం పార్కు లేదా ప్రజోపయోగ కట్టడాలకు ఉపయోగపడేలా ఈ స్థలాన్ని అభివృద్ధి చేయాలని గ్రామ పెద్దలు జనసేన నాయకురాలు ఉషాకిరణ్‌ను కోరారు. ముందుగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకుని రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయాన్ని అర్బన్-3 గోపాలపట్నం తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లారు.

వైభవంగా పైడిమాంబ అమ్మవారి జాతర



మాధవధారలో పైడిమాంబ అమ్మవారి దర్శనం చేసుకుంటున్న కార్పొరేటర్ ఆర్.వెంకటరమణ దంపతులు



సంకురపేటలో అమ్మవారిని దర్శించుకుంటున్న శ్యామలా దీపిక, కుట్టా కార్తీక్ తదితరులు



గంగమ్మతల్లి మారువారం పండుగ నిర్వహిస్తున్న మత్స్యకార సంఘం ప్రజలు

మాధవధార, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మాధవధార అంబేడ్కర్ కాలనీవాసుల ఆరాధ్య దేవత పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు అలంకృత అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. పెద్దసంఖ్యలో భక్తుల రాకతో గ్రామంలోని మందిరం వద్ద పండుగ హడావుడి నెలకొంది. ఆలయ కమిటీ అధ్యక్షుడు అరుణ్‌సాయి, సభ్యులు దర్శనానికి ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. అర్చకులు విశేష పూజాదికాలు చేపట్టారు. 51వవార్డు కార్పొరేటర్ ఆర్.వెంకటరమణ దంపతులు అమ్మవారికి పూజలు చేశారు. వారికి ఆలయ కమిటీ స్వాగతించింది. ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అంబేడ్కర్ కాలనీ, వాంబేకాలనీ, రామన్నకాలనీ వాసులు ఉత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మల్లిఖార్జునరావు, ఆదినారాయణ, పైడిరాజు తదితర కమిటీ సభ్యులు ఉత్సవ నిర్వహణను పర్యవేక్షించారు.

కంచరపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 54వవార్డు పరిధి సంకురపేట గ్రామంలో కొలువై ఉన్న పైడిమాంబ అమ్మవారి ప్రధాన పండగ మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. వేకువజాము నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, అర్చనలు నిర్వహించారు. పరిసర ప్రాంత ప్రజలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బీజేపీ నాయకురాలు శ్యామలా దీపిక అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కుట్టా కార్తీక్, పెంటకోట స్రవంతి పాల్గొన్నారు. సాయంత్రం ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు ఉత్సాహంగా తిలకించారు.

వేడుకగా గంగమ్మతల్లి మారువారం పండుగ

మహారాణిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఫిషింగ్ హార్బర్‌లో గంగాదేవి అమ్మవారి మారువారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి అమ్మవారికి పూజలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళా సంఘాల వారు పసుపు, పాలు, కలశాలతో ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లిని సముద్రంలో నిమజ్జనం చేశారు. పలువురు మత్స్యకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్ విభాగంలో లేడల్‌కు రంధ్రం

» కొద్దిమేర ద్రవపు ఉక్కు నేలపాలు

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్ స్టీల్ మెల్ట్ షాప్ (ఎస్ఎంఎస్)-2 విభాగంలో మంగళవారం లేడల్ (ద్రవపు ఉక్కు తరలించే యంత్రం)కు రంధ్రం పడడంతో కొద్దిపాటి ద్రవపు ఉక్కు నేలపాలైంది. ఇందుకు సంబంధించి కార్మిక వర్గం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వున్నాయి. ఎస్ఎంఎస్-2 విభాగంలోని లేడల్ ఫర్నేస్ (ఎల్ఎఫ్)-1లో ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతుండగా లేడల్‌లోని ద్రవపు ఉక్కును మిషన్‌పై పెడుతున్న తరుణంలో లేడల్‌కు రంధ్రం పడడంతో అందులో నుంచి కొద్దిపాటి ద్రవపు ఉక్కు నేలపాలైంది. దీంతో అప్రమత్తమైన ఉద్యోగులు వెంటనే ద్రవపు ఉక్కును పక్కనే ఉన్న భారీ లేడల్‌లోకి తరలించారు. ఈ సంఘటన వల్ల ఉత్పత్తికి ఎటువంటి నష్టం కానీ అంతరాయం గానీ వాటిల్లలేదు. ఉత్పత్తి ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోంది.

కనకమహాలక్ష్మి అమ్మవారికి అష్టదళ పద్మారాధన పూజలు



మహారాణిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మంగళవారం అష్టదళ పద్మారాధన పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉభయదాతలతో వైదిక సిబ్బంది అర్చకులతో పూజలు చేయించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆర్కే బీచ్ రోడ్డు మూసివేత

(5వ పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదురు కాకూడదన్న ఉద్దేశంతో కొన్ని రకాల ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకూ ఆర్కే బీచ్‌రోడ్డు (ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పార్కు హోటల్ జంక్షన్ వరకూ)ను మూసివేయనున్నట్టు తెలిపారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. ఈ నెల 19-21 మధ్య పార్కు హోటల్ నుంచి భీమిలి బీచ్ వరకూ వాహనాల రాకపోకలు నిలిపివేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సూచనలు పాటించి పోలీసులకు సహకరించాలని సీపీ బాగ్చి కోరారు.

భారీ వాహనాల బీభత్సం

(5వ పేజీ తరువాయి)

సరకును లేదంటే పోర్టు నుంచి బొగ్గును తిరిగి తీసుకువెళ్లడం చేస్తున్నారు. ఈ భారీ వాహనాల డ్రైవర్లు విపరీతమైన వేగంతో వాహనాన్ని నడుపుతుంటారు. ఈ క్రమంలో ఏదైనా అనుకోని కారణంతో ముందువెళ్లే వాహనాలు ఆగితే...వేగాన్ని నియంత్రించుకోలేక వెనుక నుంచి ఢీకొడుతున్నారు. దీనివల్ల ముందువెళ్లే వాహనాలతోపాటు అందులో ప్రయాణించేవారి ప్రాణాలకు నష్టం వాటిల్లుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 15న హనుమంతవాక జంక్షన్ నుంచి వెంకోజీపాలెం వైపు వస్తున్న కారును వెనుక నుంచి వస్తున్న భారీ సరకు రవాణా లారీ ఢీకొంది. దీంతో కారు రోడ్డుపై బోల్తాపడింది. అదృష్టవశాత్తూ కారులో ప్రయాణించేవారంతా స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఆ తరువాత కూడా అటువంటి ప్రమాదాలు అనేకం జరిగాయి. తాజాగా సోమవారం మద్రిపాలెం వద్ద అలాంటి భారీసరకు రవాణా లారీ అపరిమిత వేగంతో గురుద్వారా వైపు వస్తూ ముందువెళుతున్న కారును ఢీకొట్టింది. కారును కొన్ని మీటర్లు దూరం లారీ లాక్కుపోయింది. ఈ ఘటనలో కారు బాగా ధ్వంసం కాగా, అందులో ప్రయాణిస్తున్న నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది. కారును ఈడ్చుకుపోవడం చూసినవారంతా భయాందోళనకు గురై పెద్దగా కేకలు పెడుతూ లారీ వెనుక పరుగుపెట్టారు. అందులో ఉన్నవారంతా చనిపోయివుంటారని ఆందోళన చెందారు. అయితే కారు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ అందులో ఉన్నవారికి ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

భారీ లారీలను నగరంలో రాకుండా చేయాలి

సరకు రవాణా చేసే భారీ లారీలు పగటిపూట కూడా ఇష్టారాజ్యంగా తిరగడంపై నగరవాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. భారీ వాహనాలు నిషేధ వేళల్లో విచ్చలవిడిగా తిరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. భారీ లారీల కారణంగా తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతున్నా కనీసం చలనం లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగర ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని భారీ వాహనాల రాకపోకలపై సంబంధిత అధికారులు ఆంక్షలు విధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

యోగా సందడి

(5వ పేజీ తరువాయి)

చాలా స్పష్టంగా చెప్పారు. ఆసనాలు వేసేవారినే అనుమతించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పది వేల మందితో పోలీసు బందోబస్తు పెట్టారు. తీరం పొడవున ఎక్కడ ఎటువంటి ఘటన జరిగినా రికార్డు అయ్యేలా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి వంద మందికి ఒక టాయిలెట్, ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఒకవేళ వర్షం పడితే బీచ్ రోడ్డులో కార్యక్రమం నిర్వహించడం ఇబ్బందిగా ఉంటుందని ప్రత్యామ్నాయంగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో మరో వేదిక ఏర్పాటుచేశారు. అక్కడ 25 వేల మంది గిరిజన యువతతో కార్యక్రమం నిర్వహించడానికి అన్ని పనులు పూర్తిచేశారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలను తీసుకురావడానికి వేలాది బస్సులు పెట్టారు. ఉన్నతాధికారులు ఏర్పాట్లపైన, ప్రజాప్రతినిధులు జన సమీకరణపైనా వేర్వేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ లక్ష్యాలు నిర్దేశించుకుంటున్నారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి సమష్టిగా పనిచేస్తున్నారు.

సబ్సిడీ రుణాలకు నిరీక్షణ

(5వ పేజీ తరువాయి)

రుణంగా ఇవ్వనుండగా, లబ్ధిదారులు వాటాగా రూ.0.84 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. కనిష్ఠంగా లక్ష రూపాయలు నుంచి గరిష్ఠంగా నాలుగు లక్షల రూపాయల వరకూ సబ్సిడీ లభిస్తుంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలకు సుమారు తొమ్మిది వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే, అంతా రుణాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే బీసీ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రక్రియ రెండు నెలల నుంచి, ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రక్రియ నెల రోజులుగా నిలిచిపోయింది. దీంతో దరఖాస్తుదారుల్లో ఆందోళన నెలకొంది. గడిచిన ఐదేళ్ల నుంచి రుణాలు అందించనందున, యూనిట్ల సంఖ్య పెంచాలని పలువురు ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ప్రక్రియకు బ్రేక్ పడిందంటున్నారు. జిల్లాలకు యూనిట్లు పెంచడంతోపాటు మరిన్ని నిధులు అందించే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి ప్రస్తుతం 32 కేటగిరీల్లో మాత్రమే రుణాలు అందించేలా ప్రక్రియను చేపట్టారు. ఈ కేటగిరీలను మరింత పెంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు చెబుతున్నారు. ఇందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని, దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

'సాయి శ్రేయాస్'కు షాక్

(5వ పేజీ తరువాయి)

మందుల తయారీలో తీసుకోవలసిన భద్రతపై అవగాహన కల్పించడం వంటివి అక్కడ అమలు చేయడం లేదు.

- మందులను అర్హత పొందిన నిపుణుల పర్యవేక్షణలో తయారుచేయాలి. కానీ అక్కడ అలా చేయడం లేదు. అర్హత లేనివారే అన్ని పనులు చేస్తున్నారు.
- ప్రతి మందును బ్యాచ్‌ల వారీగా తయారుచేసి బయటకు పంపుతారు. అవన్నీ సక్రమంగా ఉన్నాయని నిపుణులు సర్టిఫై చేయాలి. అర్హత లేనివారితో పనులన్నీ చేయిస్తున్నారు.
- కంపెనీలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) ఏదీ అమలు చేయడం లేదు. దేనికీ సరైన రికార్డులు లేవు.
- ప్రాసెసింగ్ ప్రక్రియలో పాల్గొన్న వారికి సరైన భద్రతా పరికరాలు లేవు.
- ప్రమాదం జరిగినప్పుడు ఈటీపీతో అనుసంధానమైన స్క్రబ్బర్ స్విచ్ ఆన్ చేయలేదని గుర్తించారు.
- ఏ మందు తయారీలో ఏ వ్యర్థాలు ఎంత పరిమాణంలో వస్తాయో సంస్థ వద్ద అంచనాలు లేవు. ముందస్తు జాగ్రత్తల కోసం తీసుకోవలసిన ప్రణాళిక లేదు. ఇవన్నీ పరిశీలించిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఉత్పత్తుల తయారీ నిలిపివేయాలని ఆదేశించింది.

పరిమితికి మించి వీఓసీ

గది ఉష్ణోగ్రత వద్ద గాలిలో కలిసిపోయే వ్యర్థాలను 'ఓలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్' (వీఓసీ)గా వ్యవహరిస్తారు. ఎక్కడైనా విషవాయువులు గాలిలో కలిసినట్టు తెలిసినా, వాసన వచ్చినా వీఓసీని పరికరాల ద్వారా కొలుస్తారు. సాయి శ్రేయాస్‌లో హెచ్2ఎస్ విడుదలై ఇద్దరు చనిపోయిన తరువాత కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మరుసటిరోజు వెళ్లి వీఓసీని నమోదు చేశారు. ఈటీపీ, స్టోరేజీ ట్యాంకు, ప్లాంటు లోపల 107-114 పీపీఎం ఉన్నట్టు నమోదైంది. ఇది చాలా...చాలా ప్రమాదకర స్థాయి. భరించలేని దుర్గంధం వస్తుంది. ఆ స్థాయిలో హెచ్2ఎస్ విడుదలై పర్యావరణానికి హాని కలుగజేసినందున ఇకపై ఉత్పత్తులు చేయకూడదని ఏపీపీసీబీ ఆదేశించింది.

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు



అలంకరణలో స్వామి వారు

ఎంవీపీ కాలనీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆరో సెక్టరులోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఉన్న శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్ఠా వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మూల విరాట్టుకు మహాన్యాస పూర్వక రుద్రపఠనం, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం వంటివి నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకం, నివేదన, లంకరా, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం ప్రతిష్ఠావార్షిక కల్యాణంలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా పైడిమాంబకు పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రతాప్‌రుద్ర

ఆరిలోవ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 13వ వార్డులో గల ఎస్ఎస్ఎన్ నగర్‌లో మంగళవారం పైడిమాంబ అమ్మవారి వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు ప్రతాప్‌రుద్ర. 13వ వార్డు కారొరేటర్ కెల్ల సునీత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

డీఈవోకు ఉపాధ్యాయ సంఘాల అభినందనలు

» బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంపై హర్షం

ఆరిలోవ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ ఆదివారంతో ప్రశాంతంగా ముగిసినట్టు ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్వహించినందుకు డీఈవో ప్రేమ్ కుమార్‌ను పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. వీరిలో విశాఖపట్నం జిల్లా డీసీఈబీ సెక్రటరీ సత్యనారాయణ (కిట్టు మాస్టర్), ఎస్టీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమంది పైడిరాజు, ఉపాధ్యక్షుడు వరహాలు దొర, పీడీ అసోసియేషన్ అధ్యక్షుడు లలితకుమార్, స్కూలు గేమ్స్ సెక్రటరీ దేవుడు తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

- **డ్రాగన్ 3డీ** : జగదాంబ
- **బల్లెరినా** : రమాదేవి
- **గేంబ్లర్స్** : శారద
- **థగ్ లైఫ్** : మెలోడి, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాద), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- **భైరవం**: శ్రీకన్య, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- **సింగిల్** : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 20, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 20, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 34, బీరకాయలు 30, ఆనపకాయ 14, కాలీఫ్లవర్ 36, క్యాబేజి 20, క్యారెట్ 40 దొండకాయలు 20, బంగాళదుంపలు 18, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)52, బరబాటి 32, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 70, బద్దచిక్కుడు 50, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 26, కాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 30, కంద 56, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండ ఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 18, మామిడి అల్లం 56, బొప్పాయి 30, జామ కాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	77
లైవ్ ధర	97
విత్ స్కిన్	164
స్కిన్‌లెస్	174



ఎంవీపీ కాలనీ : ఎంవీపీ స్పోర్ట్స్ ఎరీనాలో యోగా చేస్తున్న మేయర్, డెప్యూటీ మేయర్ తదితరులు



మద్దిలపాలెం : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



ఆరిలోవ : సదస్సులో మాట్లాడుతున్న 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత

యోగాంధ్రలో భాగస్వామ్యం కావాలి

» మేయర్ పీలా శ్రీనివాసరావు పిలుపు » ఆసనాల సాధనలో పలువురు నేతలు, అధికారులు » పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు

ఎంవీపీ కాలనీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21న అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించనున్న యోగాంధ్రను నగరవాసులు విజయవంతం చేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఎంవీపీ కాలనీలోని స్పోర్ట్స్ ఎరీనాలో మంగళవారం ఉదయం యోగ కార్యక్రమం నిర్వహించారు. ఆయనతో పాటు డెప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, శాసన మండలి మాజీ సభ్యుడు పీవీఎస్ మాధవ్, జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రపంచ రికార్డు దక్కించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని, విశాఖ కీర్తిని ప్రపంచానికి తెలిసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.ఉషశ్రీ, గొలగాని వీరారావు, బిపిన్ కుమార్ జైన్, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, రాము, ఇప్పినాయుడు, కనకమహాలక్ష్మి, మల్లయ్యనాయుడు, హేమావతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని జీవీఎంసీ 13వ కార్పొరేటర్ కెల్ల సునీత వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. కోరారు. మంగళవారం 13వ వార్డులోని ఆఖరి బస్టాప్ వద్ద గల ముస్లిం కల్యాణ మండపంలో యోగాంధ్ర నిమిత్తం సచివాలయం సిబ్బంది, ఆర్పీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ వార్డులో గల 9 సచివాలయాలు ఉన్నాయని, ఒక్కో సచివాలయ పరిధి నుంచి కనీసం 400 మంది యోగాంధ్రకు హాజరయ్యేలా చూడాలన్నారు.కార్యక్రమంలో ధర్మారావు, పెరేష్ రమణి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిలపాలెంలో..

మద్దిలపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 22వ వార్డులో మంగళవారం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు బొట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో యోగాంధ్ర అవగాహన ర్యాలీ నిర్వహించారు. సచివాలయాల సిబ్బంది, ఆర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు వార్డులో తిరిగి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వెంకటరమణమాట్లాడుతూ యోగాంధ్రలో ప్రతి మహిళా పాల్గొని విశాఖను ప్రపంచ రికార్డు సాధించడంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. డ్వాక్రా సంఘాల మహిళలు తమ బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంత మహిళలకు అవగాహన కల్పించి ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేలా చేయాలని కోరారు. నగరంలో 5 లక్షల మందితో యోగా నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, 22వ వార్డు నుంచి కనీసం 4 వేల మందితో మనం ఈ కార్యక్రమ విజయంలో పాలుపంచుకోవాలన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, దువ్వి రాజ్‌కుమార్, ముగడ రాజారావు, ఆర్పీలువిజయలక్ష్మి, భారతి,అమ్మాజీ,మహిళలు పాల్గొన్నారు.

పెదవాల్తేర్‌లో..

పెదవాల్తేరు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం జీవీఎంసీ 19వ వార్డు లాసన్స్ బే కాలనీ పార్కులో యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ట్రైనింగ్ తీసుకుంటున్న పదేళ్ల బాలుడు కార్తికేయ ఆధ్వర్యంలో పెదజాలారిపేట, వాసువానిపాలెం, శివగణేష్‌నగర్, జాలరి ఎండాడ తదితర గ్రామల్లో డ్వాక్రా మహిళలు, కలంజయం సంఘాలు, సచివాలయం సిబ్బంది, పొదుపు సంఘాల ఆర్పీలకు సుమారు 300 మంది మహిళలకు యోగాలో మెలకువలు నేర్పించారు.



పెదవాల్తేర్ : ఆసనాలు నేర్పిస్తుప్ప పదేళ్ల చిన్నారి కార్తికేయ

ఏయూ పూర్వ విద్యార్థుల భవిష్యత్తు కార్యకలాపాలపై వర్క్‌షాప్

వెంకోజీపాలెం, జూన్ 17(ఆంధ్రజ్యోతి) : ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం (ఏఏఏ) ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఏయూలో సంఘం లక్ష్యం, దార్శనికత, సంఘం విలువలపై ఉన్నత స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, ఏయూ వీసీ జీపీ రాజశేఖర్, రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయరావు, ఏయూ రెక్టార్ ఎన్.కిషోర్‌బాబులతో పాటు జీఎంఆర్ గ్రూప్ అధినేత ఏఏఏ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జీఎం రావు, జీఎంఆర్ గ్రూప్ సభ్యుడు బీవీఎన్ రావు హాజరూ ఏఏఏ భవిష్యత్తు దార్శనికత, కార్యకలాపాలపై వివరణాత్మక చర్చలు నిర్వహించారు. కొత్తగా పునరుద్ధరించిన ఏఏఏ వెబ్‌సైట్‌ను ప్రముఖుల సమక్షంలో అధికారికంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్‌లు, ఏయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ ఏయూ ప్రొఫెసర్లు, ఆర్.రామకృష్ణ, ఇతర ప్రముఖ ఏయూ వాటాదారులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏయూ వీసీ రాజశేఖర్ తదితరులు

పారిశుధ్య కార్మికులకు అరకొరగా కొబ్బరినూనె పంపిణీ

» మేయర్‌కు పలువురు కార్పొరేటర్లు ఫిర్యాదు

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, శాశ్వత కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బుల పంపిణీ అరకొరగానే సాగుతోందని కొంతమంది కార్పొరేటర్లు మేయర్ పీలా శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యపరిరక్షణలో భాగంగా జీవీఎంసీ ఒక్కో కార్మికుడికి మూడునెలలకు ఒక లీటర్ కొబ్బరినూనె, నెలకు ఒక సబ్బు అందజేస్తుంది. ఈ ఏడాది ఆరువేల మంది అవుట్‌సోర్సింగ్, వెయ్యిమంది శాశ్వత కార్మికులకు వీటిని సరఫరా చేసేందుకు టెండర్లు పిలిచింది. కాంట్రాక్టరు వాటిని వార్డులవారీగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అందజేసేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఒక్కోవార్డులో సంబంధిత కార్పొరేటర్ చేతుల మీదుగా కార్మికులకు అందజేయాల్సి ఉంటుంది. కానీ కొంతమంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పక్కదారి పట్టించేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు ఇదే అంశాన్ని ప్రస్తావించడంతోపాటు మేయర్‌కు ఫిర్యాదుచేశారు. దీనివల్ల కార్మికులు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై అప్రమత్తమైన అధికారులు వార్డుల వారీగా వాటిని కార్పొరేటర్ సమక్షంలోనే కార్మికులకు అందజేయాలని ఆదేశించారు.

అధ్యాపకురాలికి సన్మానం



ప్రసన్నను సన్మానిస్తున్న అధ్యాపకురాలు

మద్దిలపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పొందిన డాక్టర్ వీఎఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయనశాస్త్ర అధ్యాపకురాలు డీఎస్ఎల్ ప్రసన్నకు మంగళవారం కళాశాలలో ప్రిన్సిపాల్ విజయబాబు ఆధ్వర్యంలో సన్మానించారు.

మహిళను చెట్టుకు కట్టేసి హింసించడం సిగ్గుచేటు

» ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

మద్దిలపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : మహిళను చెట్టు కట్టేసి హింసించడం సభ్య సమాజం సిగ్గుపడే ఘటన అని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆక్షేపించారు. మద్దిలపాలెంలోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఈ ఘటన జరగడం దారుణమన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని, అందుకే మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు.

వైభవంగా కనకదుర్గ అమ్మవారి మారువారం పండుగ



పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

వెంకోజీపాలెం, జూన్ 17(ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ పరిధిలోని 16వ వార్డు ఇసుకతోటలో వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారి మారువారం పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. తెల్లవారు జాము నుంచి గ్రామంలోని మహిళలు, పెద్దలు, యువకులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్, గాజులను సమర్పించి, అమ్మవారిని భక్తితో కొలిచారు. శ్రీకృష్ణ ఉమామహేశ్వర సాయి దుర్గ యాదవ సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పండుగలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారిని కొలిచారు. ఈ సందర్భంగా విశాఖ మార్కెటింగ్ కమిటీ సభ్యురాలు నారు శోభ గ్రామంలోని మహిళలందరితో కలిసి అమ్మవారికి సారెను ఊరేగించి, అనంతరం అమ్మవారికి సమర్పించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 22న ఉత్సవాల్లో భాగంగా మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి వెంకటకృష్ణ, సంఘం గౌరవ అధ్యక్షులు గొలగాని అప్పారావు, బొట్టా శివ, ఈగల సత్యం, ఉపాధ్యక్షులు పల్లా అప్పారావు, ప్రసాది అప్పారావు, ప్రధాన కార్యదర్శి ఒమ్మి గోపికృష్ణ, కోశాధికారి గొలగాని రాజు, సహాయ కోశాధికారి గొలగాని రామచంద్రరావు, సహాయ కార్యదర్శి ముగడ చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఈగల రమణ, ఒమ్మి గోపీనాథ్, పల్లా శివ, కాకర రాము, రాజశేఖర్, ప్రసాది వినోద్, ప్రచార కార్యదర్శి ఉప్పిలి కృష్ణంనాయుడు ఇతర కమిటీ సభ్యులు పలువురు టీడీపీ నాయకులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.



అమ్మవారికి సారె తీసుకెళుతన్న విశాఖ మార్కెటింగ్ కమిటీ సభ్యురాలు నారు శోభ, మహిళలు

ఏయూ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్‌గా ఆచార్య హరనాథ్

వెంకోజీపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఏయూ స్టూడెంట్ వెల్ఫేర్ డీన్‌గా సోషల్ వర్క్ విభాగాధిపతిగా ఎస్.హరనాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హరనాథ్‌కు పలువురు ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేవారు. ఆచార్య ఎస్.హరనాథ్ గతంలో ఏయూ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సమన్వయకర్తగా సమర్థవంతంగా సేవలను అందించారు.



ఆచార్య హరనాథ్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు ఎస్ఆర్కే కిట్లు పంపిణీ



ఆరిలోవ :కిట్లు అందుకున్న విద్యార్థులు

ఆరిలోవ/ ఎంవీపీ కాలనీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ ప్రాంతంలోని తోటగరువు ప్రాథమిక పాఠశాల, జీవీఎంసీ 18వ వార్డు పరిధి ఎంవీపీ కాలనీలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్లను మంగళవారం పంపిణీ చేశారు.



కిట్లు అందుకున్న ఆనందంలో విద్యార్థులు

మద్దిలపాలెం బస్ కాంప్లెక్సులో యోగాంధ్ర క్యూఆర్ కోడ్



క్యూ ఆర్ కోడ్‌ను ప్రారంభిస్తున్న ఆర్ఎం అప్పలనాయుడు

ద్వారకాబస్‌స్టేషన్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు కోరారు. ఈ మేరకు మద్దిలపాలెం కాంప్లెక్సులో ఏర్పాటు చేసిన యోగాంధ్ర రిజిస్ట్రేషన్ క్యూఆర్ కోడ్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యోగాంధ్రలో పాల్గొనే ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. డిపో మేనేజర్ అరుణకుమారి, స్టేషన్ ఇన్‌చార్జి మూర్తి, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బజార్‌లో రైపెనింగ్ గోదాం పునః ప్రారంభం

ఎంవీపీ కాలనీ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ రైతు బజారులో కొంతకాలంగా మూలపడి ఉన్న రైపినింగ్ చాంబర్ (పండ్లు మగ్గపెట్టే గోదాం)ను మంగళవారం మళ్లీ వినియోగంలోకి తీసుకొచ్చారు. మరమ్మతులు చేపట్టిన ఈ గోదాంలో మంగళవారం సుమారు 14 టన్నుల అరటి గెలలను ఉంచారు. చాంబర్‌లోకి ఇథలిన్ గ్యాస్ పంపించడం ద్వారా కృత్రిమ వేడి పుట్టించి అరటి కాయలు మగ్గేలా చేస్తారు. ఇవి రంగుతేలి పండ్లుగా మారుతాయి. మామిడి కాయలను కూడా ఇందులో ఉంచవచ్చు. ప్రస్తుతం పచ్చిగా ఉన్న పళ్లను రసాయనాలు వినియోగించి పండ్లుగా మారుస్తున్నారు. ఇవి మనం తినడం వల్ల రసాయనాలు శరీరంలోకి ప్రవేశించి క్యాన్సర్ వంటి ప్రమాదకర రోగాల బారిన పడుతున్నాం. రైతులకు ఈ చాంబర్‌లను ఉచితంగా వినియోగించుకునే అవకాశం కల్పించడం వల్ల కృత్రిమంగా పండించే అవసరం ఉండదు. వినియోగదారులకు కూడా ఆరోగ్యకరమైన పండ్లను అందించే వీలు కలుగుతుంది.



రైపెనింగ్ ఛాంబర్‌లో మగ్గపెట్టిన అరటి గెలలు

23న ఒలింపిక్ డే రన్

విశాఖపట్నం స్పోర్ట్సు, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 23న బీచ్‌రోడ్డులో ఒలింపిక్ రన్ నిర్వహించనున్నట్లు ద ఒలింపిక్ సంఘం విశాఖ శాఖ ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ తెలిపారు. బీచ్‌రోడ్డులోని ఆక్వా కాంప్లెక్సు నుంచి నోవాటెల్ హోటల్ వరకు రన్ ఉంటుందన్నారు అంతర్జాతీయ, జాతీయ, వర్ధమాన క్రీడాకారులు, విద్యార్థులు, పీఈటీలు, ఫిజికల్ డైరక్టర్లు, కోచ్‌లు పాల్గొంటారని పేర్కొన్నారు.

సమగ్రశిక్షా సిబ్బంది బదిలీలకు అవకాశం

డాబాగార్డెన్స్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లాలోని సమగ్ర శిక్షా పరిధిలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది బదిలీలకు అవకాశం కల్పిస్తున్నట్టు అదనపు పథక సమన్వయకర్త జె.చంద్రశేఖరరావు తెలిపారు. బదిలీ కోరుకున్న అభ్యర్థులు నిర్ణీత ప్రొఫార్మాలో సంబంధిత అధికారుల ద్వారా ఎంఈఓ, హెచ్ఎం జిల్లా సమగ్రశిక్షా కార్యాలయానికి 21లోగా దరఖాస్తు సమర్పించాలని కోరారు.

ఆలయాల తొలగింపుపై నిరసన



నిరసన తెలియజేస్తున్న స్థానికులు

జ్ఞానాపురం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జ్ఞానాపురం ఎంఎస్ఎం కాలనీలో 50 ఏళ్లుగా ఉన్న పైడిమాంబ ఆలయం, ఆంజనేయస్వామి, ఈశ్వర దేవాలయాలను రైల్వే అధికారులు ప్లాట్‌ఫారాల విస్తరణ నిమిత్తం తొలగించే ప్రయత్నం చేస్తున్నారన్న సమాచారంతో స్థానికులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకొని నిరసన తెలిపారు. ఏన్నో ఏళ్లుగా పూజలు అందుకుంటున్న ఈ దేవాలయాలను విస్తరణ పేరిట తొలగించడం అన్యాయమని అన్నారు. అభివృద్ధికి అడ్డుపడబోమని, ప్రస్తుతం ఉన్న ఆలయాలను ఇదే ప్రాంతంలో వేరొక చోట ఏర్పాటు చేసుకునే విధంగా రైల్వే అధికారులు చర్యలు చేపడితే తమకు అభ్యంతరం లేదని వారు అన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని నినదించారు. ఈ కార్యక్రమంలో చుక్కా శ్యామ్‌సుందర్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఫ్రిజ్ బాక్సు



అక్కయ్యపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నరసింహనగర్ రైతుబజారులో ఫ్రిజ్ బాక్సు నిరుపయోగంగా ఉంది. దీన్ని కొద్ది రోజుల క్రితం తీసుకొచ్చి అలాగే వదిలేశారు. బజారులో విక్రయిస్తున్న కూరగాయలు, ఆకుకూరలు, ఇతర వస్తువులు మిగిలిపోతే అవి పాడవకుండా ఫ్రిజ్‌లో పెట్టేందుకు ఒక మినీ బాక్సును రైతుబజారుకు తీసుకొచ్చారు. కానీ దానిని ఎవరూ వినియోగించడం లేదు. ఆ ఫ్రిజ్ బాక్సు వచ్చినప్పటి నుంచి మూలన ఉంది. ఇంత మంది రైతులు కూరగాయలు భద్రపరచడానికి ఆ ఫ్రిజ్ బాక్సు చాలదు. దీన్ని ఎందుకు తీసుకొచ్చారో ఎవరికీ అర్థం కావడం లేదు. అధికారులు స్పందించి పెద్ద ఫ్రిజ్ బాక్సు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

అక్టోబరులో మహిళల క్రికెట్

(5వ పేజీ తరువాయి)

వన్డే వరల్డ్ కప్ టోర్నీలో భాగంగా అక్టోబరు 9న ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్ మహిళల జట్టు దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

విశాఖలో మ్యాచ్‌ల షెడ్యూల్

అక్టోబరు 9న భారత్-దక్షిణాఫ్రికా; అక్టోబరు 10న న్యూజిలాండ్-బంగ్లాదేశ్; అక్టోబరు 12న భారత్-ఆస్ట్రేలియా; అక్టోబరు 13న దక్షిణాఫ్రికా-బంగ్లాదేశ్; అక్టోబరు 16న ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ తలపడతాయి.

‘యోగాంధ్ర’ను విజయవంతం చేయండి

» జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపు



దక్షిణ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కూటమి నాయకులు

మహారాణిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విశాఖ బీచ్‌రోడ్డు వేదికగా ఈ నెల 21న యోగాంధ్ర పేరుతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. విశాఖ ప్రజలు విశేష సంఖ్యలో తరలివచ్చి యోగాసనాలు వేయాలని కోరారు. యోగాంధ్ర కార్యక్రమంపై మంగళవారం జిల్లా పరిషత్ జంక్షన్ అంకోశా భవనంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ నాయకత్వంలో సమావేశం జరిగింది. ఇన్‌చార్జి మంత్రి డోలా, ఎంపీ శ్రీభరత్, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో దక్షిణ నియోజకవర్గం నుంచి ఔత్సాహికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే యోగాంధ్ర కార్యక్రమానికి జనాన్ని తరలించి విశాఖ చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. బస్సు సౌకర్యం సహా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. దక్షిణ నియోజకవర్గం నుంచి 37 వేల మందికి సదుపాయాలు కల్పించటానికి సచివాలయ సిబ్బంది, ఇన్‌చార్జులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వార్డుల వారీగా స్థలాలు కేటాయించారు. ఈ సమావేశంలో టీడీపీ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, జనసేన ఇన్‌చార్జి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి పడాల అరుణ, బీజేపీ నాయకులు విజయానందరెడ్డి , ప్రకాష్‌రెడ్డి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్పొరేటర్లు, వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా యోగా విన్యాసాల సాధన



విశాఖ రైల్వే స్టేషన్‌లో సూర్య నమస్కారాల భంగిమలో ఔత్సాహికుల సాధన



ఎన్‌జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ పాఠశాలలో విద్యార్థుల యోగాసనాలు

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహాలలో భాగంగా వాల్తేరు రైల్వేలో గురువారం వరకు యోగా సాధన కొనసాగుతుందని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. వాల్తేరు డివిజన్ పరిధిలోని విశాఖ, దువ్వాడ, విజయనగరం, శ్రీకాకుళం, అరకు, రాయగడ, కొరాపుట్, జగదల్‌పూర్ రైల్వేస్టేషన్ల ఆవరణలో మంగళవారం జరిగిన యోగా సాధనలో ఉద్యోగులు, సిబ్బంది, స్కౌట్ అండ్ గైడ్స్, సివిల్ డిఫెన్స్ వలంటీర్లు పాల్గొని ఆసనాల సాధన చేశారని పేర్కొన్నారు. 21న ఉదయం వాల్తేరు రైల్వే క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొని ఆసనాలు వేస్తారన్నారు. డీఆర్ఎం లలిత్ బొహ్రా మాట్లాడుతూ బాల్యం నుంచి యోగా సాధన అలవాటు చేయాలన్నారు. యోగాసనాల సాధన ద్వారా మానసిక, శారీరక సమతుల్యం పొందడమేకాక, ఆందోళన, ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చునని పేర్కొన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచి సానుకూల దృక్పథాన్ని పెంచే యోగా సాధనను రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని యోగాసనాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

అక్కయ్యపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 21న జరగనున్న యోగాంధ్ర దినోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరవ్వాలని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయంతి రాధాకుమారి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం యోగాసనాలు వేశారు. ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని చెప్పారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత స్ఫూర్తిని కూడా ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీనివాసరావు, ఎన్‌సీసీ అధికారి ఎంఎన్‌వీ విశ్వనాథం, ఉపాధ్యాయులు నిర్మల, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో వైసీపీ శ్రేణుల చేరిక



జనసేనలో చేరినవారితో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ

సీతంపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరిజోన్స్, మాసిపోగు రాజుల ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు అధ్యక్షులు సుమారు 150 మంది మంగళవారం జనసేనలో చేరారు. సీతంపేటలోని కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువాలు వేసి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తూ వార్డు అభివృద్ధి రూపురేఖలు మారుస్తామన్నారు. పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు. జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న బొమ్మలు



సత్యం కూడలి వద్ద ఇలా...

సీతమ్మధార, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నగర సుందరీకరణలో భాగంగా సత్యం కూడలిలో డివైడర్‌లపై ఏర్పాటు చేసిన జిరాఫీ బొమ్మలు, రంగు రంగుల ఉడత బొమ్మ చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అటుగా వాహనాలపై వెళ్లిన వారు అబ్బో.. కొత్తగా ఉన్నాయే.. అంటూ కాస్త ఆగి చూసి వెళ్తున్నారు.

మాధవధారలో గెడ్డ పోరంబోకు స్థలం కబ్జా





గాంధీనగర్‌లో కబ్జా చేసిన స్థలం, పరిశీలిస్తున్న జనసేన నాయకురాలు ఉషాకిరణ్, స్థానిక నాయకులు

మురళీనగర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని మాధవధార గాంధీనగర్ నివాసిత ప్రాంతం పక్కనే ఉన్న గెడ్డ పోరంబోకు భూమిలో ఆక్రమణల్ని గుర్తించారు. స్థల ఆక్రమణపై అధికారులకు, నాయకులకు 51వ వార్డు జనసేన అధ్యక్షుడు గుడివాడ అప్పారావు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉదయం పథకం ప్రకారం గెడ్డ పోరంబోకు స్థలంలో చెట్లు నరికేసి, తుప్పలు పూర్తిగా తొలగించి ఆకుపచ్చ పరదాలు చుట్టిన ఆక్రమణదారులు ప్రైవేటు స్థలంగా చూపించే ప్రయత్నం చేశారు. దాదాపు 400 గజాల వరకు స్థలాన్ని ఆక్రమించారు. అనంతరం జనసేన ఉత్తర నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పి.ఉషాకిరణ్ స్థానిక నాయకులతో కలసి ఆక్రమిత స్థలాన్ని సందర్శించారు. ఈ సమస్యను ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వ భూమిని కబ్జాకారుల నుంచి కాపాడేలా తక్షణ చర్యలు తీసుకుంటానని ఉషాకిరణ్, గుడివాడ అప్పారావులకు హామీ ఇచ్చారు. గాంధీనగర్ వాసుల వినియోగం కోసం పార్కు లేదా ప్రజోపయోగ కట్టడాలకు ఉపయోగపడేలా ఈ స్థలాన్ని అభివృద్ధి చేయాలని గ్రామ పెద్దలు జనసేన నాయకురాలు ఉషాకిరణ్‌ను కోరారు. ముందుగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకుని రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయాన్ని అర్బన్-3 గోపాలపట్నం తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లారు.

వైభవంగా పైడిమాంబ అమ్మవారి జాతర



మాధవధారలో పైడిమాంబ అమ్మవారి దర్శనం చేసుకుంటున్న కార్పొరేటర్ ఆర్.వెంకటరమణ దంపతులు



సంకురపేటలో అమ్మవారిని దర్శించుకుంటున్న శ్యామలా దీపిక, కుట్టా కార్తీక్ తదితరులు



గంగమ్మతల్లి మారువారం పండుగ నిర్వహిస్తున్న మత్స్యకార సంఘం ప్రజలు

మాధవధార, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మాధవధార అంబేడ్కర్ కాలనీవాసుల ఆరాధ్య దేవత పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు అలంకృత అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. పెద్దసంఖ్యలో భక్తుల రాకతో గ్రామంలోని మందిరం వద్ద పండుగ హడావుడి నెలకొంది. ఆలయ కమిటీ అధ్యక్షుడు అరుణ్‌సాయి, సభ్యులు దర్శనానికి ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. అర్చకులు విశేష పూజాదికాలు చేపట్టారు. 51వవార్డు కార్పొరేటర్ ఆర్.వెంకటరమణ దంపతులు అమ్మవారికి పూజలు చేశారు. వారికి ఆలయ కమిటీ స్వాగతించింది. ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అంబేడ్కర్ కాలనీ, వాంబేకాలనీ, రామన్నకాలనీ వాసులు ఉత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మల్లిఖార్జునరావు, ఆదినారాయణ, పైడిరాజు తదితర కమిటీ సభ్యులు ఉత్సవ నిర్వహణను పర్యవేక్షించారు.

కంచరపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 54వవార్డు పరిధి సంకురపేట గ్రామంలో కొలువై ఉన్న పైడిమాంబ అమ్మవారి ప్రధాన పండగ మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. వేకువజాము నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, అర్చనలు నిర్వహించారు. పరిసర ప్రాంత ప్రజలు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బీజేపీ నాయకురాలు శ్యామలా దీపిక అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కుట్టా కార్తీక్, పెంటకోట స్రవంతి పాల్గొన్నారు. సాయంత్రం ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు ఉత్సాహంగా తిలకించారు.

వేడుకగా గంగమ్మతల్లి మారువారం పండుగ

మహారాణిపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఫిషింగ్ హార్బర్‌లో గంగాదేవి అమ్మవారి మారువారం పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి అమ్మవారికి పూజలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళా సంఘాల వారు పసుపు, పాలు, కలశాలతో ఊరేగింపుగా వెళ్లి గంగమ్మ తల్లిని సముద్రంలో నిమజ్జనం చేశారు. పలువురు మత్స్యకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్ విభాగంలో లేడల్‌కు రంధ్రం

» కొద్దిమేర ద్రవపు ఉక్కు నేలపాలు

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్ స్టీల్ మెల్ట్ షాప్ (ఎస్ఎంఎస్)-2 విభాగంలో మంగళవారం లేడల్ (ద్రవపు ఉక్కు తరలించే యంత్రం)కు రంధ్రం పడడంతో కొద్దిపాటి ద్రవపు ఉక్కు నేలపాలైంది. ఇందుకు సంబంధించి కార్మిక వర్గం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వున్నాయి. ఎస్ఎంఎస్-2 విభాగంలోని లేడల్ ఫర్నేస్ (ఎల్ఎఫ్)-1లో ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతుండగా లేడల్‌లోని ద్రవపు ఉక్కును మిషన్‌పై పెడుతున్న తరుణంలో లేడల్‌కు రంధ్రం పడడంతో అందులో నుంచి కొద్దిపాటి ద్రవపు ఉక్కు నేలపాలైంది. దీంతో అప్రమత్తమైన ఉద్యోగులు వెంటనే ద్రవపు ఉక్కును పక్కనే ఉన్న భారీ లేడల్‌లోకి తరలించారు. ఈ సంఘటన వల్ల ఉత్పత్తికి ఎటువంటి నష్టం కానీ అంతరాయం గానీ వాటిల్లలేదు. ఉత్పత్తి ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోంది.

అరకొరగా కొబ్బరినూనె పంపిణీపై మేయర్‌కు కార్పొరేటర్ల ఫిర్యాదు

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, శాశ్వత కార్మికులకు కొబ్బరినూనె, సబ్బుల పంపిణీ అరకొరగానే సాగుతోందని కొంతమంది కార్పొరేటర్లు మేయర్ పీలా శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యపరిరక్షణలో భాగంగా జీవీఎంసీ ఒక్కో కార్మికుడికి మూడునెలలకు ఒక లీటర్ కొబ్బరినూనె, నెలకు ఒక సబ్బు అందజేస్తుంది. ఈ ఏడాది ఆరువేల మంది అవుట్‌సోర్సింగ్, వెయ్యిమంది శాశ్వత కార్మికులకు వీటిని సరఫరా చేసేందుకు టెండర్లు పిలిచింది. కాంట్రాక్టరు వాటిని వార్డులవారీగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అందజేసేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఒక్కోవార్డులో సంబంధిత కార్పొరేటర్ చేతుల మీదుగా కార్మికులకు అందజేయాల్సి ఉంటుంది. కానీ కొంతమంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పక్కదారి పట్టించేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు ఇదే అంశాన్ని ప్రస్తావించడంతోపాటు మేయర్‌కు ఫిర్యాదుచేశారు.

నేటి నుంచి ఆర్కే బీచ్ రోడ్డు మూసివేత

(5వ పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదురు కాకూడదన్న ఉద్దేశంతో కొన్ని రకాల ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నుంచి ఈ నెల 21వ తేదీ వరకూ ఆర్కే బీచ్‌రోడ్డు (ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పార్కు హోటల్ జంక్షన్ వరకూ)ను మూసివేయనున్నట్టు తెలిపారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. ఈ నెల 19-21 మధ్య పార్కు హోటల్ నుంచి భీమిలి బీచ్ వరకూ వాహనాల రాకపోకలు నిలిపివేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సూచనలు పాటించి పోలీసులకు సహకరించాలని సీపీ బాగ్చి కోరారు.

భారీ వాహనాల బీభత్సం

(5వ పేజీ తరువాయి)

సరకును లేదంటే పోర్టు నుంచి బొగ్గును తిరిగి తీసుకువెళ్లడం చేస్తున్నారు. ఈ భారీ వాహనాల డ్రైవర్లు విపరీతమైన వేగంతో వాహనాన్ని నడుపుతుంటారు. ఈ క్రమంలో ఏదైనా అనుకోని కారణంతో ముందువెళ్లే వాహనాలు ఆగితే...వేగాన్ని నియంత్రించుకోలేక వెనుక నుంచి ఢీకొడుతున్నారు. దీనివల్ల ముందువెళ్లే వాహనాలతోపాటు అందులో ప్రయాణించేవారి ప్రాణాలకు నష్టం వాటిల్లుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 15న హనుమంతవాక జంక్షన్ నుంచి వెంకోజీపాలెం వైపు వస్తున్న కారును వెనుక నుంచి వస్తున్న భారీ సరకు రవాణా లారీ ఢీకొంది. దీంతో కారు రోడ్డుపై బోల్తాపడింది. అదృష్టవశాత్తూ కారులో ప్రయాణించేవారంతా స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఆ తరువాత కూడా అటువంటి ప్రమాదాలు అనేకం జరిగాయి. తాజాగా సోమవారం మద్దిపాలెం వద్ద అలాంటి భారీసరకు రవాణా లారీ అపరిమిత వేగంతో గురుద్వారా వైపు వస్తూ ముందువెళుతున్న కారును ఢీకొట్టింది. కారును కొన్ని మీటర్లు దూరం లారీ లాక్కుపోయింది. ఈ ఘటనలో కారు బాగా ధ్వంసం కాగా, అందులో ప్రయాణిస్తున్న నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది. కారును ఈడ్చుకుపోవడం చూసినవారంతా భయాందోళనకు గురై పెద్దగా కేకలు పెడుతూ లారీ వెనుక పరుగుపెట్టారు. అందులో ఉన్నవారంతా చనిపోయివుంటారని ఆందోళన చెందారు. అయితే కారు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ అందులో ఉన్నవారికి ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

భారీ లారీలను నగరంలోకి రాకుండా చేయాలి

సరకు రవాణా చేసే భారీ లారీలు పగటిపూట కూడా ఇష్టారాజ్యంగా తిరగడంపై నగరవాసులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. భారీ వాహనాలు నిషేధ వేళల్లో విచ్చలవిడిగా తిరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. భారీ లారీల కారణంగా తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతున్నా కనీసం చలనం లేకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగర ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని భారీ వాహనాల రాకపోకలపై సంబంధిత అధికారులు ఆంక్షలు విధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

యోగా సందడి

(5వ పేజీ తరువాయి)

చాలా స్పష్టంగా చెప్పారు. ఆసనాలు వేసేవారినే అనుమతించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పది వేల మందితో పోలీసు బందోబస్తు పెట్టారు. తీరం పొడవున ఎక్కడ ఎటువంటి ఘటన జరిగినా రికార్డు అయ్యేలా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి వంద మందికి ఒక టాయిలెట్, ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఒకవేళ వర్షం పడితే బీచ్ రోడ్డులో కార్యక్రమం నిర్వహించడం ఇబ్బందిగా ఉంటుందని ప్రత్యామ్నాయంగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో మరో వేదిక ఏర్పాటుచేశారు. అక్కడ 25 వేల మంది గిరిజన యువతతో కార్యక్రమం నిర్వహించడానికి అన్ని పనులు పూర్తిచేశారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలను తీసుకురావడానికి వేలాది బస్సులు పెట్టారు. ఉన్నతాధికారులు ఏర్పాట్లపైన, ప్రజాప్రతినిధులు జన సమీకరణపైనా వేర్వేరుగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ లక్ష్యాలు నిర్దేశించుకుంటున్నారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి సమష్టిగా పనిచేస్తున్నారు.

సబ్సిడీ రుణాలకు నిరీక్షణ

(5వ పేజీ తరువాయి)

రుణంగా ఇవ్వనుండగా, లబ్ధిదారులు వాటాగా రూ.0.84 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. కనిష్ఠంగా లక్ష రూపాయలు నుంచి గరిష్ఠంగా నాలుగు లక్షల రూపాయల వరకూ సబ్సిడీ లభిస్తుంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలకు సుమారు తొమ్మిది వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే, అంతా రుణాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే బీసీ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రక్రియ రెండు నెలల నుంచి, ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రక్రియ నెల రోజులుగా నిలిచిపోయింది. దీంతో దరఖాస్తుదారుల్లో ఆందోళన నెలకొంది. గడిచిన ఐదేళ్ల నుంచి రుణాలు అందించనందున, యూనిట్ల సంఖ్య పెంచాలని పలువురు ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ప్రక్రియకు బ్రేక్ పడిందంటున్నారు. జిల్లాలకు యూనిట్లు పెంచడంతోపాటు మరిన్ని నిధులు అందించే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి ప్రస్తుతం 32 కేటగిరీల్లో మాత్రమే రుణాలు అందించేలా ప్రక్రియను చేపట్టారు. ఈ కేటగిరీలను మరింత పెంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు చెబుతున్నారు. ఇందుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని, దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

‘సాయి శ్రేయాస్’కు షాక్

(5వ పేజీ తరువాయి)

మందుల తయారీలో తీసుకోవలసిన భద్రతపై అవగాహన కల్పించడం వంటివి అక్కడ అమలు చేయడం లేదు.

- మందులను అర్హత పొందిన నిపుణుల పర్యవేక్షణలో తయారుచేయాలి. కానీ అక్కడ అలా చేయడం లేదు. అర్హత లేనివారే అన్ని పనులు చేస్తున్నారు.
- ప్రతి మందును బ్యాచ్‌ల వారీగా తయారుచేసి బయటకు పంపుతారు. అవన్నీ సక్రమంగా ఉన్నాయని నిపుణులు సర్టిఫై చేయాలి. అర్హత లేనివారితో పనులన్నీ చేయిస్తున్నారు.
- కంపెనీలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) ఏదీ అమలు చేయడం లేదు. దేనికీ సరైన రికార్డులు లేవు.
- ప్రాసెసింగ్ ప్రక్రియలో పాల్గొన్న వారికి సరైన భద్రతా పరికరాలు లేవు.
- ప్రమాదం జరిగినప్పుడు ఈటీపీతో అనుసంధానమైన స్క్రబ్బర్ స్విచ్ ఆన్ చేయలేదని గుర్తించారు.
- ఏ మందు తయారీలో ఏ వ్యర్థాలు ఎంత పరిమాణంలో వస్తాయో సంస్థ వద్ద అంచనాలు లేవు. ముందస్తు జాగ్రత్తల కోసం తీసుకోవలసిన ప్రణాళిక లేదు. ఇవన్నీ పరిశీలించిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఉత్పత్తుల తయారీ నిలిపివేయాలని ఆదేశించింది.

పరిమితికి మించి వీఓసీ

గది ఉష్ణోగ్రత వద్ద గాలిలో కలిసిపోయే వ్యర్థాలను ‘ఓలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్’ (వీఓసీ)గా వ్యవహరిస్తారు. ఎక్కడైనా విషవాయువులు గాలిలో కలిసినట్టు తెలిసినా, వాసన వచ్చినా వీఓసీని పరికరాల ద్వారా కొలుస్తారు. సాయి శ్రేయాస్‌లో హెచ్2ఎస్ విడుదలై ఇద్దరు చనిపోయిన తరువాత కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మరుసటిరోజు వెళ్లి వీఓసీని నమోదు చేశారు. ఈటీపీ, స్టోరేజీ ట్యాంకు, ప్లాంటు లోపల 107-114 పీపీఎం ఉన్నట్టు నమోదైంది. ఇది చాలా...చాలా ప్రమాదకర స్థాయి. భరించలేని దుర్గంధం వస్తుంది. ఆ స్థాయిలో హెచ్2ఎస్ విడుదలై పర్యావరణానికి హాని కలుగజేసినందున ఇకపై ఉత్పత్తులు చేయకూడదని ఏపీపీసీబీ ఆదేశించింది.

రారెత్తిస్తున్న రోడ్డు ప్రమాదాలు

గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో నెల రోజుల వ్యవధిలో పదిమంది మృతువాత

బెంబేలెత్తిపోతున్న వాహనదారులు

గాజువాక/కూర్మన్నపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): **గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు వాహనదారులను రారెత్తిస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలో సుమారు పదిమంది మృత్యువాత పడడంతో వాహనదారులు బెంబెలెత్తిపోతున్నారు. రహదారులపై భయం భయంగా వాహనాలను నడపాల్సి వస్తుందని పలువురు ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారితో పాటు ప్రధాన మార్గాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.**

గాజువాక ప్రాంతం పరిశ్రమలకు కేంద్రం కావడంతో ఇక్కడకు రాకపోకలు సాగించే భారీ వాహనాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలు కూడా అధికమవుతున్నాయి. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు మరింత ఎక్కువవ్వడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. ఆదివారం ఒకరోజే గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. పోర్టు రోడ్డులో జరిగిన ప్రమాదంలో నవ దంపతులు, పంతులుగారి మేడ వద్ద జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ నెల 12న తుంగ్లాం రైల్వే గేటుకు సమీపంలో ఉన్న వై-జంక్షన్ వద్ద ఓ భారీ వాహనం ఢీకొనడంతో ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందగా.. ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమె సోదరుడు ఆదివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అదేవిధంగా ఇటీవల జగ్గు జంక్షన్ వద్ద జరిగిన ప్రమాదంలో హిందూజా ఉద్యోగి, స్టీల్ సిటీ ఆర్టీసీ డిపో ఎదురుగా లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు, జగ్గు జంక్షన్ వద్ద జరిగిన మరో ప్రమాదంలో ఓ వ్యక్తి, టోల్ గేటు సిగ్నల్ వద్ద ఓ యువకుడు, సుందరయ్య కాలనీ వద్ద జరిగిన ప్రమాదంలో మరో వ్యక్తి మృత్యువాత పడ్డారు. అదేవిధంగా పలుచోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది క్షతగాత్రులుగా మారారు. ఇలా ఎప్పటికప్పుడు రోడ్డు ప్రమాదాలు వాటిల్లుతుండడంతో రోడ్డు ఎక్కేందుకే ద్విచక్ర వాహనదారులు భీతిల్లిపోతున్నారు.



గాజువాకలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద దృశ్యం (ఫైల్)



పోర్టు రోడ్డులో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన నవ దంపతులు (ఫైల్)

పెరిగిన వాహనాలు.. విస్తరణకు నోచుకోని రహదారులు

గాజువాక పరిసర ప్రాంతాల్లో భారీ పరిశ్రమలతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమలు వందల సంఖ్యలో ఉండడంతో గాజువాక కేంద్రంగా భారీ వాహనాల రాకపోకలు అధికమవుతున్నాయి. దీంతో నిత్యం రోడ్లన్నీ రద్దీగా మారుతున్నాయి. అయితే వాహనాల తాకిడికి అనుగుణంగా రహదారులు విస్తరణకు నోచుకోకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు ఎన్ని చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలి

-వీవీ కృష్ణారావు, గ్రీన్‌సిటీ



మృత్యు కూడలిగా మారిన ఆటోనగర్ రైల్వే గేటు వై-జంక్షన్ వద్ద పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఇక్కడ తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. భారీ వాహనాలతో పాటు ఆటోలు, ద్విచక్ర వాహనదారులు మితిమీరిన వేగంతో రాకపోకలు సాగిస్తుండడం కూడా ప్రమాదాలకు కారణంగా నిలుస్తున్నాయి. కొన్ని ప్రమాదాలు వెలుగులోకి కూడా రావడం లేదు. ఈ నెల 12న ఇదే జంక్షన్ వద్ద జరిగిన ప్రమాదంలో అన్నాచెల్లెలు మృతువాత పడ్డారు. అందువల్ల సీపీ శంఖబ్రత బాగ్చి ప్రత్యేకంగా దృష్టిసారించి ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కడ ట్రాఫిక్ పోలీసులను నియమిస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుంది.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

-కోటేశ్వరరావు, గాజువాక ట్రాఫిక్ సీఐ



గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో భారీ వాహనాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రహదారులు విస్తరణకు నోచుకోకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కీలక కూడళ్లలో నిత్యం సిబ్బందితో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నా ప్రమాదాలు జరుగుతుండడం దురదుష్టకరం. ప్రమాదాలు జరగకుండా వాహనదారులందరూ నిబంధనలను పాటించాలి.



యోగా చేస్తున్న ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు, తదితరులు



షీలానగర్ పెట్రో సర్వీస్ సెంటర్‌లో ఆసనాలు వేస్తున్న సిబ్బంది, స్థానికులు

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

అగనంపూడి ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉష

అగనంపూడి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉష అన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక ప్రపంచంలో చాలామంది ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదన్నారు. ఈ కారణంగానే అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల అందరూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు కర్రి దేశేంద్ర, ఇన్‌చార్జి ప్రసాద్, ఆస్పత్రి ఏవో రవిరాజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ హేమలక్ష్మి, స్థానిక నాయకులు జగదీశ్, బి.సత్యనారాయణ, చందూరమేశ్, ముచ్చు రాజు, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: యోగాను ప్రతిఒక్కరూ దినచర్యగా చేసుకుంటే మానసిన వికాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గ్లో చైర్మన్ యార్లగడ్డ వెంకన్నచౌదరి అన్నారు. ఈ నెల 21న రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర సన్నాహక కార్యక్రమంలో భాగంగా షీలానగర్‌లోని అనురాధ పెట్రో సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో బంక్ వద్ద సిబ్బందితో పాటు స్థానికులతో ప్రముఖ యోగా శిక్షకులు అనిల్ యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో బీపీసీఎల్ అధికారులు, బంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: ఆరోగ్యంగా ఉండేందుకు అందరూ రోజూ యోగా చేయాలని కణితి హైస్కూల్ హెచ్ఎం బి.సూర్యప్రకాశ్ విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో నిర్వహించిన యోగా అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సుమారు 500 మంది విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయుడు నారాయణరావు పర్యవేక్షణలో యోగాసనాల్లో శిక్షణ ఇస్తున్నారన్నారు. అలాగే 86వ వార్డు పరిధి శాతవాహన నగర్‌లో ఆర్‌ఆర్ వాకర్స్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. గతనెల 21 నుంచి ఈ నెల 21 వరకు యోగా మాసోత్సవాలను జరుపుతామని వాకర్స్ అధ్యక్షుడు బొండా ఎల్లాజీ పేర్కొన్నారు. యోగా సాధనతో శారీరక, మానసిక రుగ్మతలు తొలగుతాయన్నారు. 21న నగరంలో జరగనున్న యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

గాజువాక హై స్కూల్‌లో విద్యా కిట్ల పంపిణీ

గాజువాక, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక హైస్కూల్‌లో మంగళవారం ఆయన విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి'

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంటులో తొలగించిన కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ప్లాంటులో మంగళవారం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల తొలగింపు ప్రక్రియను యాజమాన్యం నిలిపివేయాలన్నారు. ఏళ్లతరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఇప్పుడు తొలగించడం భావ్యం కాదని, ఇప్పటికే ఎంతోమంది కార్మికులు కుటుంబాలతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేస్తే కార్మిక నాయకులపై కేసులు బనాయిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ఉక్కు యాజమాన్యం తమ వైఖరిని మార్చుకుని కార్మిక వర్గానికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రథాలమ్మ ఉత్సవాలు ప్రారంభం

కూర్మన్నపాలెం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి కాలనీలో కొలువుదీరిన శ్రీరథాలమ్మ ఉత్సవాలలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా అమ్మవారి పుట్టబంగారం ఉత్సవాన్ని నిర్వహించడంతో పాటు ఘటాలను ఊరేగించారు. 23న తొలేళ్ల పండగను, 24న అమ్మవారి అనుపోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా వినాయక ఆలయ వార్షికోత్సవం

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు పరిధి వినాయకనగర్‌లో గల శ్రీవినాయక ఆలయ 19వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారిని నూతన వస్త్రాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేయగా, అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. సాయంత్రం స్వామివారి శోభాయాత్రను నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం.నాగేశ్వరరావు, డి.అర్జున్, జి.అప్పారావు, కామునాయుడు, టి.శంకర్, సత్తిబాబు, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

గొల్లపేటలో సమస్యల పరిష్కారానికి కృషి

అగనంపూడి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 79వ వార్డు పరిధి గొల్లపేటలో గల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. గొల్లపేటలో రూ.20 లక్షలతో చేపట్టిన డ్రైనేజీలు, సీసీ రోడ్ల పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక వాడుక, మురుగు నీరు ఇళ్ల మధ్యలో నిలిచిపోతుందని వారు వివరించారు. వీధి లైట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అప్పలనాయుడు, అప్పలరాజు, పైడిరాజు, రాజు, డి.రామారావు, పి.మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిని గాయపరిచిన ఇద్దరి అరెస్టు

పెదగంట్యాడ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ వ్యక్తిని గాయపరిచిన ఇద్దరిని న్యూపోర్టు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఇక్కడి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓ మద్యం షాపు దగ్గర సోమవారం రాత్రి అల్లిపురానికి చెందిన అనిల్‌కుమార్, గాజువాకకు చెందిన శ్రీనివాస్ మద్యం సేవిస్తున్నారు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న బహదూర్‌ను పిలిచి గొడవకు దిగారు. అంతేకాక బీరు బాటిల్‌తో ఆయన తలపై కొట్టడంతో బహదూర్‌కు గాయమవ్వడంతో చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

కుట్టు మిషన్లు అందజేత

ఆటోనగర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 71వ వార్డు పరిధి శ్రీనగర్‌లో సీఎల్‌సీ సంస్థ చైర్మన్ బిషప్ మహంతి ఆధ్వర్యంలో మంగళవారం సుమారు వందమంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పేదలు, నిరాశ్రయుల కోసం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపడతామన్నారు. సంస్థ ప్రతినిధులు మెర్సీ మహంతి, ఆల్‌ఫ్రెడ్ మహంతి, తదితరులు పాల్గొన్నారు

సినిమా గైడ్

- **డ్రాగన్ 3డి** : జగదాంబ
- **బల్లెరినా** : రమాదేవి
- **గేంబ్లర్స్** : శారద
- **థగ్ లైఫ్** : మెలోడి, సంగం, కామేశ్వరి, శ్రీరామా, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం) అరుణ (పెదగంట్యాడ)
- **భైరవం**: శ్రీకన్య, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి), కన్య (గాజువాక)
- **సింగిల్** : గోకుల్, మోహిని (గాజువాక), సప్తగిరి (తగరపువలస)
- **శుభం**: శ్రీకన్య, కిన్నెర, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), గణేష్ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 23, టమాటా 20, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 30, బెండకాయలు 20, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 34, బీరకాయలు 30, అనపకాయ 14, కాలీఫ్లవర్ 36, క్యాబేజీ 20, క్యారెట్ 40 దొండకాయలు 20, బంగాళదుంపలు 18, అరటికాయ (పెద్దది) 10, మునక్కాడలు (కిలో) 54, అల్లం (పాతది)52, బరబాటి 32, ముల్లంగి 24, బద్దచిక్కుడు 50, దోసకాయలు 16, నిమ్మకాయలు (కిలో) 70, వెల్లుల్లి (పెద్దవి) 90, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 60, కీరదోస 26, క్యాప్సికమ్ 70, పొట్లకాయ (పెద్దది) 40, చేమదుంపలు 36, చిలగడదుంపలు 30, కంద 56, గోరుచిక్కుడు 38, దేముడుచిక్కుడు 56, కూరపెండలం 26, బ్రకోలి 45, నూల్‌కోల్ 34, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 4 , చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 20, కర్రపెండలం 18, బొప్పాయి 30, బూడిద గుమ్మడికాయ 20, మామిడి అల్లం 56, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	77
లైవ్ ధర	97
విత్ స్కిన్	164
స్కిన్‌లెస్	174

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

» రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు » పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు

మల్కాపురం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే మంచి ఆలోచనతోనే జూన్ 21న విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎ మ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) పేర్కొన్నారు. శ్రీహరిపురం వైష్ణవి ఫంక్షన్ హాలు, మల్కాపురం మరిడిమాంబ కల్యాణమండపంలో ఆయన యోగా దినోత్సవం విజయవంతంపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఆర్కే బీచ్ నుంచి భీమునిపట్నం వరకు జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పెద్ద ఎత్తున నగర వాసులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రాంతంలోని అన్ని సచివాలయాలకు బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఒక్కో సచివాలయానికి 8 బస్సులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అలా ఈ ప్రాంతంలో దాదాపుగా 32 సచివాలయాలు ఉన్నాయని ఈ 32 సచివాలయాలకు 256 బస్సులను ఏర్పాటు చేస్తునట్టు వెల్లడించారు. ఒక్కో బస్సులో 40 మంది చొప్పున తీసుకురావాలన్నారు. ఈ బాధ్యతలను సచివాలయ సెక్రటరీలు చూసుకోవాలని అన్నారు. ఈ సెక్రటరీకి తోడుగా టీడీపీ నాయకులు ఉంటారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలందరికీ యోగాపై శ్రద్ధ కలుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గణబాబు, పాల్గొన్న అధికారులు

యోగాంధ్రకు 296 బస్సులు..

వేపగుంట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : వేపగుంట జోనల్ కార్యాలయం పరిధిలో ఉన్న 89 నుంచి 98 వార్డుల నుంచి యోగాంధ్రకు 296 బబస్సుల్లో ప్రజలను తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్టు జడ్సీ కె. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. జోనల్ పరిధిలో ఉన్న 73 సచివాలయాల ఉండగా, ఒక్కో సచివాలయం 4 బస్సులు, మరికొన్ని సచివాలయల నుంచి 6 బస్సుల చొప్పున ప్రజలను యోగాంధ్రకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు పేర్కొన్నారు. జీవీఎంసీ 89వ వార్డుకు సంబంధించి చంద్రనగర్‌లో బస్సుల నిలుపుదల చేసేలా, 90వ వార్డులో ఎన్ఎస్టీఎల్, 91వ వార్డు గోపాలపట్నం, 92వ వార్డు గోపాలపట్నం పెట్రోల్ బంకు, 93వ వార్డు సింహాచలం డిపో, 94వ వార్డు వేపగుంట అప్పన్నపాలెం బీఆర్‌టీఎస్ రోడ్డులోను, 95, 96వ వార్డు కృష్ణ రాయపురం, సుజాతానగర్ బీఆర్‌టీఎస్‌రోడ్డు, 97వ వార్డు పెందుర్తి జంక్షన్‌లో, 98వ వార్డు గోశాల జంక్షన్‌లో బస్‌లు నిలుపుదల చేసి అక్కడ నుంచి వారిని జోన్8కు కేటాయించిన సీతాకొండ నుంచి రుషికొండ మార్గంలో యోగ చేసేందుకు బ్లాక్ కేటాయించారు. ఇప్పటికే ఆయా ఏర్పాట్లుపై అటు యుసీడీ, ఇంజనీరింగ్, ప్లానింగ్ విభాగాల సిబ్బంది పనుల్లో నిమగ్నమయి ఉన్నారు.

అలాగే.. 20వ తేదీన నిర్వహించే మాక్ యోగాకు కూడా ఏర్పాట్లు చేసేలా ప్రయత్నాలు సాగిస్తున్నారు. జోన్-8 నుంచి దాదాపు 20వేల మంది హాజరయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

సింహాచలం డిపో నుంచి 120 బస్సులు

వేపగుంట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం డిపో నుంచి 120 బస్సులులు కేటాయించినట్టు ఆ డిపో మేనేజర్ ఎస్.శరత్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. 40 బస్సులను పాడేరు, అరుకు రీజియన్ పరిధుల్లో, 80 బస్సులు మైదాన పాంతాల్లోకి వెళ్లేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఘాటీ రూట్‌లోను, మైదాన ప్రాంతాల బస్సుల కండీషన్లు పక్కాగా ఉండేలా చర్యలు చేపట్టినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు.

సర్దార్ వల్లాబాయ్ పటేల్ వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయండి

» పోర్టు చైర్మన్‌కు ఈఎన్‌సీఈయూ ప్రతినిధుల వినతి

మల్కాపురం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : డాక్‌యార్డు సమీపంలో గల సర్దార్ వల్లాబాయ్ పటేల్ వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరుతూ ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏఐడీఈఎఫ్) అనుబంధ సంస్థ ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఈఎన్‌సీఈయూ) ప్రతినిధులు పోర్టు యజమాన్యానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ వంతెన నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడం వలన గోడౌన్స్ రహదారిలో ప్రయాణాలు సాగిస్తు అనేక మంది విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నేవీ వైద్య ఉద్యోగులు ఇద్దరు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా, ఆ మరుసటి రోజే భార్యాభర్తలు కూడా ఇదే ప్రాంతంలో రోడ్డులో ప్రమాదానికి గురై మృతి చెందారన్నారు. ఐఎన్ఎస్ డేగా, మారుతి జంక్షన్ మీదుగా కాన్వెంట్ వైపు ప్రయాణించాలంటే నేవల్ డాక్‌యార్డు, ఈస్టన్ నేవల్ కమాండ్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఆ మార్గంలో సల్ఫర్, బొగ్గు, యూరియా వంటి రసాయన పదార్థాలు రోడ్డుపై పడడం మూలంగా ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు అదుపుతున్నాయన్నారు. వంతెన పూర్తి కాకపోవడం వల్ల పది కిలోమీటర్ల చుట్టు తిరిగి ప్రయాణం చేయాల్సివస్తుందని తెలిపారు.



పోర్టు చైర్మన్ పీఏ విద్యాసాగర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రతినిధులు

ఆగస్టు 31న బ్రిడ్జి ప్రారంభానికి హామీ

వచ్చే ఆగస్టు 31 లేదా సెప్టెంబర్ మొదటి వారం వంతెనను మీద ప్రయాణాలు మొదలువుతాయని పోర్టు చైర్మన్ తెలియజేసినట్టు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో పనులు వేగంగానే సాగుతున్నాయని తెలిపారు. 90 శాతం పనులు పూర్తవయ్యాయని అన్నారు. పోర్టు యజమాన్యానికి వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ అధ్యక్షుడు సబ్బం కిరణ్‌కుమార్, ప్రతినిధులు జి.వెంకటేష్, పి.చరణ్‌తేజ్, పి.సుధాకర్, పి.నాగేంద్ర తదితరులు ఉన్నారు.



స్వామిని దర్శించుకుంటున్న పంచకర్ల

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పెందుర్తి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : పాత పీహెచ్‌సీ వద్ద గల వీరాంజనేయ ఆలయ 32వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఆలయ వ్యవస్థాపకుడు బుద్ధ శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన మధ్యాహ్నం ఆయన ప్రారంభించారు.

ఎంఎస్ఎంఈ ప్రమేయంతో

సులభతర వ్యాపారం

» షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ

మల్కాపురం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : హిందుస్థాన్ షిప్‌యార్డుకు జూన్ 21 నాటికి 85 వసంతాలు పూర్తవుతున్న నేపథ్యంలో సంస్థలో మంగళవారం ఎంఎస్ఎంఈ కాన్‌క్లేవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ హేమంత్ ఖత్రీ మాట్లాడుతూ పరస్పర వృద్ధి, పారదర్శకతతో సంస్థ నిరంతరం అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తోందన్నారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికుల కోసం నిరంతరం సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. ఎంఎస్ఎంఈ ప్రమేయంతో వ్యాపారం సులభతరంగా, వేగవంతంగా సాగుతోందన్నారు.

వైభవంగా పైడితల్లమ్మ పండుగ

గోపాలపట్నం, జూన్ 17(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఇందిరానగర్‌లో కొలువైయున్న మోదకొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారికి విశేషాలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు ఉదయం నుంచి అమ్మవారి దర్శనం కోసం ఆలయం వద్ద బారులు తీరారు. పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు అమ్మవారి దర్శనానికి రావడంతో ఆలయం వద్ద భక్తజనం పోటెత్తారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగను పురస్కరించుకుని ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వ్యాను డ్రైవర్ అదృశ్యం

పెందుర్తి, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : వ్యాను డ్రైవర్ అదృశ్యంపై అతడి భార్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ కేవీ సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెందుర్తి సమీపం దొగ్గవానిపాలెం కాలనీకిచెందిన ధనాల రామ్‌ప్రసాద్ (42) భార్య, ఇంద్ర ఇద్దరు పిల్లలుతో ఉంటున్నారు. వడ్లపూడిలో రిలయన్స్ సంస్థలో వ్యాను డ్రైవర్‌గా పని చేస్తున్న అతను ఈ నెల 6న హైదారాబాద్‌లో గల తమ్ముడు శ్రీను వద్దకు వెళ్లాడు, తిరిగి ఇంటికి చేరలేదు. భర్త వస్తాడని వేచి ఉన్నా ఎంతకీ అతను రాకపోయేసరికి సెల్‌ఫోన్‌కు కాల్ చేసిన అతను స్పందించలేదు. దీంతో భర్త అదృశ్యంపై భార్య అరుణ పోలీసులను ఆశ్రయించింది.

యోగా వేడుకలకు బీచ్‌రోడ్డు ముస్తాబు

» జోరుగా సుందరీకరణ పనులు

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21న జరిగే ప్రపంచ యోగా వేడుకలకు బీచ్‌రోడ్డు ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హాజరవుతుండడంతో అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఆర్కే బీచ్‌రోడ్డులో విగ్రహాలకు కొత్తగా రంగులు అద్దడం, కోస్టల్ బ్యాటరీ జంక్షన్ నుంచి భీమిలి వరకూ ఫుట్‌పాత్‌లు, సెంటర్ డివైడర్లు, డివైడర్లపై ఉండే గ్రిల్స్‌కు రంగులు వేయడం, మొక్కల ట్రిమ్మింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. బీచ్‌రోడ్డుకు అనుసంధానంగా ఉన్న రోడ్ల కూడళ్ల వద్ద, బీచ్‌రోడ్డులో విశాలంగా ఉన్న లాన్‌లోను రాత్రివేళ సందర్శకులను కట్టిపడేసేలా విద్యుత్ అలంకరణ పనులు జరుగుతున్నాయి. కేవలం బీచ్‌రోడ్డులో యోగా వేడుకలు జరిగే ప్రాంతంలో సుందరీకరణ, మరమ్మతు పనులు, పెయింటింగ్‌ల కోసం జీవీఎంసీ దాదాపు రూ.ఐదు కోట్లు కేటాయించినట్టు ప్రచారం జరుగుతోంది.


ఆర్కే బీచ్‌లో ముస్తాబవుతున్న యోగాంధ్ర ప్రధాన వేదిక


బీచ్‌రోడ్డులో కళాకృతులకు నూతన సొబగులు అద్దుతున్న దృశ్యం, విగ్రహానికి రంగులు వేస్తున్న కార్మికుడు


బీచ్ రోడ్డులో డివైడర్లకు రంగుల హంగులు


బీచ్ రోడ్డులో రంగులు అద్దుతున్న కార్మికులు


ఆకట్టుకునే ఆకృతులను సిద్ధం చేస్తున్న సిబ్బంది

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

» వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): యోగా వేడుకలను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు పేర్కొన్నారు. బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రంలో మంగళవారం యోగాంధ్ర విధులు ప్రత్యేక అధికారులు, పోలీసు, ఇతరశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బస్సుల ఏర్పాటు, ప్రజలు, విద్యార్థుల తరలింపు, పార్కింగ్, ట్రాఫిక్, పారిశుధ్యం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థులను జాగ్రత్తగా తీసుకురావడంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కేటాయించిన స్థలాలకు చేర్చడం, తిరిగి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. విజయనగరం, శ్రీకాకుళం, పాడేరు, అనకాపల్లి జిల్లాల నుంచి వచ్చే ప్రజలను వారికి కేటాయించిన బ్లాకులకు నేరుగా తరలించాలన్నారు. దానికి సంబంధించిన సమాచారం, పార్కింగ్ వివరాలను సిబ్బందికి తెలియజేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో మైక్, లైటింగ్ ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్, ఆర్టీసీ, రవాణా శాఖ సిబ్బందిని నియమించాలన్నారు. ప్రతి బస్సుపై సంబంధిత సచివాలయం వివరాలను తెలియజేస్తూ బ్యానర్లు, యోగా చేసే కంపార్ట్‌మెంట్ వద్ద టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. యోగా నిర్వహించే ప్రదేశాలకు దగ్గరల్లోని పబ్లిక్ టాయిలెట్స్, వివిధ హోటల్, రెస్టారెంట్‌లకు చెందిన టాయిలెట్స్‌ను ప్రజలు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రైవర్లు అప్రమత్తతతో ఉండాలన్నారు. వాహన రాకపోకల పర్యవేక్షణ, నిర్వహణకు సంబంధించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీటిని సరఫరా చేయాలని, మరుగుదొడ్లు, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణబాబు, వేదికపై డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, తదితరులు

జూలో చిన్నారి పక్షుల కిలకిలారావాలు


నెమలి పిల్లలు


బ్లూ గోల్డ్ మకావో చిక్


పిచ్ ఫేస్‌డ్ లవ్ బర్డ్ చిక్

ఆరిలోవ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో చిన్నారి పక్షుల కిలకిలారావాలు వినిపిస్తున్నాయి. వెటర్నరీ నిపుణుల ఆధ్వర్యంలో ఇటీవల 34 పక్షి జాతుల గుడ్లను ఇంక్యు బేటర్ ద్వారా పొదిగించినట్టు క్యూరేటర్ మంగమ్మ తెలిపారు. వీటిలో నీలం, పసుపు జాతి మకావో పిల్ల ఒకటి, ల్యాటిన్ పారాటికల్ పిల్లలు మూడు, పిచ్ ఫేస్ట్ లవ్ బర్డ్ పిల్లలు నాలుగు, అడవి కోడి పిల్లలు 13, నెమలి పిల్లలు 13 ఉన్నాయన్నారు. ల్యాటిన్ పారాటిక్ పిల్లలు, పీచ్ ఫేస్ట్ లవ్ బర్డ్ పిల్లలు తల్లులు పొదిగాయని, మిగిలిన వాటిని ఇంక్యుబేటర్‌లో పొదిగించామన్నారు. మకావ్ పిల్ల సీనియర్ వెటర్నరీ వైద్యులు డాక్టర్ భాను పర్యవేక్షణలో ఉందన్నారు. వైద్య బృందాన్ని క్యూరేటర్ అభినందించారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కొమ్మాది, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పీఎం పాలెం సీఐ బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు... మారికవలస రాజీవ్‌గృహకల్ప కాలనీలో నివసిస్తున్న కొండ్రు అప్పారావు (75) మంగళవారం ఓజోన్ వ్యాలీ వద్ద గేదెలను మేపడానికి వెళ్లాడు. అక్కడ విద్యుత్ తీగ తెగిపడి ఉండడాన్ని గుర్తించి, తొలగించేందుకు ప్రయత్నించగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


అప్పారావు (ఫైల్ ఫొటో)

రోడ్డు ప్రమాదంలో ఒకరు...

కొమ్మాది, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన కొమ్మాది కూడలిలో మంగళవారం జరిగింది. సీఐ బాలకృష్ణ తెలిపిన వివరాల మేరకు... భీమిలి మండలం మజ్జివలస గ్రామానికి చెందిన నడిమేటి మహేష్ (33) మంగళవారం సాయంత్రం కొమ్మాది కూడలి నుంచి ఆనందపురం వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా వేగం తగ్గించడంతో వెనుకనుంచి బలంగా ఢీకొట్టాడు. ఈఘటనలో తీవ్రంగా గాయపడిన మహేష్‌ను గీతం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నలుగురు బెల్ట్‌షాపు నిర్వాహకుల అరెస్టు

మల్కాపురం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి: అక్రమ మద్యం విక్రయాలపై మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం పలు ఇళ్లలో తనిఖీలు నిర్వహించి నలుగురిని అరెస్టు చేశారు. మల్కాపురంలోని పలు ఇళ్లలో మద్యం విక్రయాలు జరుగుతుండడంతో తనిఖీలు నిర్వహించగా మద్యం సీసాలు దొరికాయి. వారిని అదుపులోకి తీసుకుని, మద్యం సీసాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.

పల్లా సింహాచలం మృతికి మంత్రి జనార్దన్‌రెడ్డి సంతాపం


పల్లా శ్రీనివాసరావును పరామర్శిస్తున్న మంత్రి జనార్దన్‌రెడ్డి, తదితరులు

సీతంపేట, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్ర పటానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నివాళులర్పించారు. సీతంపేటలోని పల్లా శ్రీనివాసరావు నివాసానికి చేరుకున్న మంత్రి జనార్దన్‌రెడ్డి, ఇటీవల స్వర్గస్థులైన పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పల్లా సింహాచలం మంచికి మారుపేరని, విశాఖ-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారంటూ ఆయన సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు. పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, పల్లా సింహాచలం మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

యోగాంధ్రకు పక్కాగా ఏర్పాట్లు

పనులు పరిశీలించిన పురపాలక శాఖ మంత్రి నారాయణ

కొమ్మాది, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నగరంలో ఈనెల 21న ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న యోగాంధ్ర కార్యక్రమానికి పక్కాగా ఏర్పాట్లు జరగాలని పురపాలక శాఖా మంత్రి పొంగనూరు నారాయణ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం పలు ప్రాంతాల్లో యోగాంధ్రకు జరుగుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం బి.గ్రౌండ్, సాంకేతిక కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి అక్కడి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. సాంకేతిక కళాశాల ఆవరణలో సుమారు పది వేల మంది క్రికెట్ స్టేడియం బిగ్రౌండ్‌లో నాలుగువేల మంది యోగా చేసేందుకు వీలుగా కంపార్టుమెంట్లను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. అక్కడికి చేరుకునే వారికి అందిస్తున్న సౌకర్యాలు, వారిని తరలించటానికి సమకూర్చిన వాహనాలు, తాగునీటి సదుపాయం తదితర అంశాలను ఆరా తీశారు. అనంతరం శ్రీరామ్ ప్రాపర్టీస్ రోడ్డు, బీచ్‌రోడ్డులో పనులను మంత్రి పరిశీలించారు.

క్రైం... crime news

స్టీల్‌ప్లాంటులో కాంట్రాక్టు కార్మికుడి మృతి

» 50 మీటర్ల ఎత్తు నుంచి పడడంతో దుర్ఘటన

ఉక్కుటౌన్‌షిప్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్ కోక్ ఓవెన్ బ్యాటరీ విభాగంలో పైనుంచి జారిపడడంతో ఓ కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. గాజువాక సమీపంలోని నక్కవానిపాలేనికి చెందిన కేవీ రమణ (53) కోక్ ఓవెన్ విభాగంలో కాంట్రాక్టు కార్మికుడిగా పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 50 మీటర్ల ఎత్తులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడాడు. తక్షణమే సహచర కార్మికులు స్టీల్ ప్లాంట్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌కు, అక్కడి నుంచి కేజీహెచ్‌కు తరలించారు. అప్పటికే రమణ మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కాగా భద్రతా లోపం వల్లే కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడని కార్మిక నాయకులు ఆరోపిస్తున్నారు.


కేవీ రమణ (ఫైల్)

ఎర్రమట్టి దిబ్బల్లో మహిళ అస్థిపంజరం

» 45 రోజుల కిందట అదృశ్యం
» కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు



రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న కుటుంబసభ్యులు. (ఇన్‌సెట్‌లో) బంగారి కవిత (ఫైల్ ఫొటో)

భీమునిపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరకుల కోసం వెళ్లి అదృశ్యమైన వివాహిత సుమారు నెలన్నర తరువాత అస్థిపంజరమై కనిపించింది. పశువుల కాపరులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఈ ఘటన వెలుగుచూసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి కృష్ణ కాలనీకి చెందిన బంగారు పైడిరాజు భార్య బంగారు కవిత (28) ఈ ఏడాది ఏప్రిల్ 23న రేషన్ సరకుల కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగా రాలేదు. ఆమెకు మరో యువకుడితో వివాహేతర సంబంధం ఉండేదని, అతడే తీసుకువెళ్లి ఉంటాడని కవిత తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎర్రమట్టి దిబ్బల్లో ఓ చెట్టుకు చున్నీతో వేలాడుతున్న అస్థిపంజరాన్ని పశువుల కాపరులు మంగళవారం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ తిరుమలరావు, ఎస్ఐలు రాధాకృష్ణ, గౌరి, సిబ్బంది సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. తల వేరై, మొండెం కిందపడి ఉంది. తలవెంట్రుకలు ముడివద్ద ఉండిపోయాయి. సుమారు నెలరోజుల క్రితం ఈ సంఘటన జరిగి ఉంటుందని భావిస్తున్నారు. అదే చెట్టుకు పైభాగంలో పాలిథిన్ కవర్‌లో కొంత నగదు, సెల్‌ఫోన్ లభించినట్టు సమాచారం. మృతురాలి చెప్పులు కూడా అక్కడే లభ్యమయ్యాయి. ఇక్కడ లభ్యమైన సెల్‌ఫోన్, ఆమె వాడిన ఫోన్ ఒకేలా లేవని చెబుతున్నారు. క్లూస్ టీమ్ ఆధారాలను సేకరించింది. కవిత అదృశ్యంపై పోలీసులు తక్షణం దర్యాప్తు చేసి ఉంటే ఆమె బతికి ఉండేదంటూ మృతురాలి కుటుంబసభ్యులు రోడ్డుపై బైఠాయించి, ఆందోళనకు దిగారు. తన భార్యను ప్రలోభపెట్టిన వాడే హత్య చేశాడని బంగారు పైడిరాజు, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కవిత కనిపించకుండా పోయినప్పుడే అనుమానితుడి పేరు చెప్పినా పోలీసులు పట్టించుకోలేదని విమర్శిస్తున్నారు. నిందితుడు జీవీఎంసీలో కాంట్రాక్టు వర్కర్‌గా పనిచేస్తూ దర్జాగా బయట తిరుగుతున్నాడన్నారు. గతంలో ఒకసారి తన భార్యను ప్రలోభపెట్టి తీసుకువెళ్లాడని, పెద్దమనుషుల సమక్షంలో తిరిగి తీసుకువచ్చామన్నారు. మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించి సీఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ కేసులో నిందితుడు బొద్దు రాజును మంగళవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో 34 కిలోల గంజాయి పట్టివేత

విశాఖపట్నం, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రైల్లో గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురిని జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది పట్టుకుని, వారి నుంచి 34 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.3.4 కిలోల గంజాయి సంచులను ఒడిశాకు చెందిన బియోజయ్‌కుమార్ జయసింగ్ కొండాపూర్‌కు రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. ఒడిశాకు చెందిన రాజేంద్ర శెట్టి, అరుణ్ శెట్టి, నూతన్ పాణి8.8 కిలోల గంజాయిని పాడువా నుంచి మర్రిపాలెం, పాడేరుకు చెందిన గొల్లారి కార్తీక్, పాంగి రఘు 21.8 కిలోల గంజాయి సంచులను విజయవాడకు తరలిస్తూ దొరికిపోయారు. వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని రైల్వే పోలీసులు తెలిపారు.